ప్రజాశక్తి

గురువారం 19 సెప్టెంబర్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

పంటనష్టం సగం కోత

- కేంద్ర బృందానికి 83 వేల ఎకరాలుగా నివేదిక
- తాజాగా నివేదికల్లో 41,432 ఎకరాలుగా నిర్ధారణ
- పంట నీటి పాలైన రైతుల్లో సగం మందికే సాయం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గతనెల 31న కురిసిన అతి భారీ వర్షాలతో ముంపునకు గురైన పంటలలో నష్టం అంచనాలను అధికారులు భారీగా తగ్గించారు. ఈనెల 12న కేంద్ర బృందం జిల్లాకు వచ్చేనాటికి జిల్లాలో 83 వేల ఎకరాల్లో వ్యవసాయ పంటలకు నష్టం వాటిల్లిందని నివేదిక రూపొందించారు. తాజాగా రూపొందించిన నివేదికల్లో జిల్లా మొత్తం మీద 41,432 ఎకరాల్లోనే పంట నష్టం జరిగిందని అంచనా వేశారు. ఈ మేరకు జిల్లా అధికారులు బుధవారం రాత్రి ప్రభుత్వానికి నివేదిక పంపారు. నష్టం అంచనాలు సగానికి సగం తగ్గించడానికి 33 శాతంకి మించి పంట నష్టం తక్కువగానే జరిగిందని, ఎక్కువ రోజులు నీరు ఉండటం వల్ల పంట మొత్తం నష్టపోయిందని అంచనా వేశామని, కానీ పొలాల్లో నీరు తొలగిన తరువాత స్వల్పజాగ్రత్తలు తీసుకుంటే పంట నిలదొక్కుకుంటుందని అంచనా వేసినట్లు అధికారులు తెలిపారు.

తాజాగా గణాంకాలు ప్రకారం 24,212 మంది రైతులకు చెందిన 41,432 ఎకరాల్లోనే వ్యవసాయ పంటలకు నష్టం

▶ 2లో

వాన, వరదలతో కొల్లిపర మండలంలో దెబ్బతిన్న వరి, అరటి పైర్లు

నష్టం అంచనాలు ...

పంట	రైతులు	ఎకరాలు
వరి	21558	37,549.915
పత్తి	2124	2898.382
మినుము	452	821.988
పెసర	6	10.140
కంది	7	18.475
సోయా	5	7.970
జింజిలి	14	36.380
మొక్కజొన్న	9	20.270
జ్యూట్	6	6.780
చెరుకు	9	17.200
ఫాడర్	6	6.990
వరిగ	1	0.750
వేరుశనగ	15	36.936
మొత్తం	24212	41432.176

వరదలకు 1.04 లక్షల మంది ప్రభావితం

నష్టంపై రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి గుంటూరు, పల్నాడు కలెక్టర్ల వివరణ

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

వరదల వల్ల జిల్లాలో 11 మండలాల్లోని 25 గ్రామాలు, నాలుగు పట్టణాల్లో 41 వార్డుల్లో నష్టం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియాకు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. వరద ముంపు ప్రాంతాల్లో నష్టాల ఎన్యూమరేషన్ వివరాలపై కలెక్టర్లతో బుధవారం తాడేపల్లిలోని ఏపీఎస్డీఎంఎ కార్యాలయం నుంచి సిసోడియా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గుంటూరు కలెక్టరేట్ నుండి సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరద ముంపు వల్ల 1,04,276 మంది ప్రజలు ప్రభావితం అయ్యారని, ఏడుగురు చనిపోయారని, వారికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించామని వివరించారు. అవులు, గేదేలు 180, గొర్రెలు, మేకలు 12, ఎద్దులు 2, పౌల్ట్రీ 527, కాఫ్‌లు 87 చనిపోయాయన్నారు. వరద ముంపు నీరు 9780 ఇళ్లలో చేరిందని, 34 పక్కా, కచ్చా ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, పాక్షికంగా 83 పక్కా ఇళ్లు, 459 కచ్చా ఇళ్లు దెబ్బతిన్నాయని తెలిపారు. పూరిళ్లు 340, పశువుల పాకలు 209 దెబ్బతిన్నాయన్నారు. వరద ముంపునకు గురైన కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి యాప్‌లో అప్డేట్ చేశామన్నారు. బాధితుల బ్యాంకు, ఆధార్ కార్డులు సేకరించామని తెలిపారు. సమావేశంలో జేసీ ఎ.భార్గవ్‌తేజ, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) స్వప్నిల్ పవార్ జగన్నాథ్, ఇన్‌చార్జి డిఆర్‌ఒ విజయలక్ష్మి, డిజాస్టర్ మేనేజ్మెంట్ (ఎస్‌డిజి) మేనేజర్ లక్ష్మీకుమారి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన ఆస్తి, పశు నష్టానికి సిఎం ప్రకటన ఆధారంగా పరిహారం చెల్లిస్తామని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు చెప్పారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్ నుండి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని మాట్లాడారు. పల్నాడు జిల్లాలో 15 మండలాలకు చెందిన 30 గ్రామాల్లో వరద ప్రభావం కనిపించినందని, 15 గ్రామాలు ముంపునకు గురి కాగా మొత్తం 5,300 మంది వరద ప్రభావాన్ని ఎదర్కొన్నారని చెప్పారు. జిల్లాలో ఒకరు

▶ 2లో

అప్పుడు ఆందోళన.. ఇప్పుడు ఆనందం..

500 గ్రాముల బరువుతో పుట్టి ఏడేళ్లకే ప్రపంచ రికార్డులు సాధించిన చిన్నారి

పేజీ -2

నిరసనలో ఉద్యోగులు, నాయకులు

టార్గెట్ల పేరుతో వేధింపులు వర్ణనాతీతం

గుంటూరులో హెడ్‌పోస్టాఫీస్ వద్ద పోస్టల్ ఉద్యోగులు నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

ఆచరణ సాధ్యం కాని టార్గెట్లు, ఆన్‌లైన్ ట్రైనింగ్‌ల పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా అధికారుల వేధింపులకు వ్యతిరేకంగా ఎన్‌ఎఫ్‌పిఇ రాష్ట్ర సమన్వయ కమిటీ, ఎఐజిడిఎస్‌యు రాష్ట్ర సంఘాల ఆధ్వర్యంలో పోస్టల్ ఉద్యోగులు బుధవారం నిరసన తెలిపారు. స్థానిక చంద్రమౌళి నగర్‌లోని హెడ్ పోస్టాఫీసు వద్ద జరిగిన నిరసనలో వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుండి ఎపి సర్కిల్‌లో టార్గెట్లు పేరుతో అధికారులు చేస్తున్న వేధింపులు వర్ణనాతీతమన్నారు. ఈ వేధింపులు తారాస్థాయికి చేరాయని, రోజు రోజుకు పెరిగిపోతున్న ఈ వేధింపులు భరించలేక అనేక మంది ఉద్యోగులు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. చాలామంది డివిజనల్/సబ్ డివిజన్ అధికారులు వారి నోటికి ఎంతవస్తే అంత మాట్లాడటం, వ్యక్తిగతంగా దూషణలు చేయడం, దుర్భాషలాడటం, సెలవులు ఇవ్వకపోవటం, దూర

▶ 2లో

పేద రోగుల నుండి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు

ఎన్‌టిఆర్ వైద్యసేవా పథకం నెట్‌వర్క్ ఆస్పత్రులకు పల్నాడు జిల్లా కలెక్టర్ హెచ్చరిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా పథకం అమలు చేసే నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో పేద రోగుల నుంచి నగదు వసులు చేసినట్లు ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు హెచ్చరించారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో జిల్లా క్రమశిక్షణ సంఘం సమావేశం బుధవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని ఆసుపత్రుల్లో రోగనిర్ధారణ నిమిత్తం రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని, వాటిని నిర్ధారించి డీడీసీ కమిటీలో విచారణ జరిపి బాధ్యులైన యాజమాన్యానికి జరిమానా విధించాలని చెప్పారు. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం క్రింద ఏ ఒక్క రోగి ఇబ్బంది పడినా సహించేది లేదన్నారు. 104 ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా నమోదైన సమస్యలనూ విచారణ చేసి డబ్బులు వసూలు చేసిన ఆస్పత్రులకు జరిమానా విధించాలన్నారు. సమావేశంలో జిల్లా డిఎంహెచ్ఒ డాక్టర్ బి.రవి, డిసిహెచ్ఎస్ డాక్టర్ మంత్రు నాయక్, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

హాస్టల్ ఎదుట ప్రాంగణాన్ని ఒక విద్యార్థి శుభ్రం చేస్తుండగా రాయిని మోసుకెళ్తున్న మరో విద్యార్థి.. పర్యవేక్షణ పాత్రలో స్వీపర్

చిట్టి చేతులతో చెత్త పనులు

- సిబ్బందికి జీతం.. పిల్లలకు పని భారం..
- సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థులతోనే పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పారతో మురుగు కాల్వ పక్కనే శుభ్రం చేస్తుంటారు.. కానీ వారు పారిశుధ్య కార్మికులు కాదు.. బండరాళ్లను దూరంగా పడేస్తుంటారు.. కానీ కూలీలు కాదు.. గదులను ఊడుస్తూ ఉంటారు.. అయితే స్వీపర్లు కాదు.. ఆయా సందర్భాల్లో విద్యార్థులే వివిధ అవతారాలెత్తి పనులు చేస్తుంటారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణానికి సమీపంలోని, కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలోని లింగంగుంట్ల సాంఘిక సంక్షేమ హాస్టల్-1లో విద్యార్థుల దుస్థితి ఇది. పేదరికం కారణంగా హాస్టల్లో ఉండి చదువుకుందామని వచ్చిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను సిబ్బంది చూలకన భావంతో చూస్తుండడంతోపాటు పిల్లలతో అలవికాని పనులు

▶ 2లో

ఎమ్మెల్యే అరవిందబాబును సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

కృష్ణవేణి డిగ్రీ కాలేజీలో జెన్‌పాక్ట్ మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జెన్ పాక్ట్ కంపెనీ ఆధ్వర్యంలో బుధవారం తమ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు చెప్పారు. జాబ్ మేళాను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ప్రారంభించి మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని, నిరుద్యోగ యువత నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తోందని అన్నారు. జెన్ ప్యాక్ట్ కంపెనీ ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన కార్యక్రమాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాబ్ మేళాలో 280 మంది పాల్గొనగా ఇంటర్వ్యూ, ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించి ఎంపిక చేస్తామని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ పల్నాడు జిల్లా అధికారి కె.సంజీవయ్య తెలిపారు. డిఆర్‌డిఎ పీడీ బాలు నాయక్, ఎపి ఎస్ఎస్‌డిసి రామాంజనేయులు, కో-ఆర్డినేటర్లు, డైరెక్టర్ కె.నాసరయ్య, కె.వీరరాఘవులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు కోరారు. బుధవారం నరసరావుపేట మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపిపి ఎం.సుబ్బాయమ్మ శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలాంటి విభేదాలూ లేకుండా ప్రజలందరికీ మేలు చేయడమే లక్ష్యంగా అధికారులూ పని చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి చిట్టిబాబు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి ఇన్నర్‌వీల్ క్లబ్ సాయం

ప్రజాశక్తి-చిలకలూరిపేట : విద్యార్థుల ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదనే లక్ష్యంతో ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట సాయమంది స్తోందని క్లబ్ అధ్యక్షులు జి.సరోజిని అన్నారు. మాలినేని లక్షయ్య ఇంజినీరింగ్ కాలేజీలో కంప్యూటర్ ఇంజినీరింగ్ చదువుతున్న భవ్య అనే విద్యార్థినికి మాజీ అధ్యక్షులు జి.పద్మజ సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సాయాన్ని బుధవారం అందిం చారు. పేదరికం పోవడానికి ఆ వర్గాల్లోని ప్రతి కుటుంబం నుండి ఇంజినీర్లు, డాక్టర్లు తయారవ్వాలన్నారు. కార్యక్రమంలో దాత జి.పద్మజ, సెక్రటరీ ఎన్.జయలక్ష్మి పాల్గొన్నారు.

పంటనష్టం సగం కోత

(మొదటి పేజీ తరువాయి)

వాటిల్లింది. ఎకరాకు రూ.10 వేలు చొప్పున రూ.41.06 కోట్ల సాయం అవసరం అవుతుందని అంచనా వేశారు. అత్యధికంగా తెనాలిలో 6636 ఎకరాలు, పెదకాకాని 7186 ఎకరాలు, కాకుమాను 3551, మంగళగిరి 1199, కొల్లిపర 1962, తాడికొండ 1381, తాడేపల్లి 319, తుళ్లూరు 700, పొన్నూరు 7983, దుగ్గిరాల 2592, గుంటూరు తూర్పు 221, గుంటూరు పశ్చిమ 52 ఎకరాలు, వట్టిచెరుకూరు 3272, ప్రత్తిపాడు 214, మేడికొండూరు 544, చేబ్రోలు 3524, ఫిరంగిపురం 10 ఎకరాల్లోనే పంట నష్టం జరిగిందని అంచనా వేశారు. అయితే తొలి దశలో పంటలు దాదాపు 10 రోజుల పాటు నీటిలోనే ఉండిపోవడంతో పూర్తి స్థాయిలో దెబ్బతిన్నట్టు అధికారులు కూడా అంచనా వేశారు. అయితే ప్రభుత్వం నుంచి వత్తిడితో నష్టం అంచనాల్లో మార్పులు జరిగినట్టు తెలుస్తోంది. ఉద్యాన పంటలు తొలుత 9 వేల ఎకరాల్లో జరిగినట్టు నిర్ధారించగా తాజాగా 6500 ఎకరాల్లోనే నష్టం జరిగినట్టు తేల్చారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు కేవలం రూ.10 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయిచింది. మళ్లీ పంటల సాగుకు కనీసం ఎకరాకు రూ.20 నుంచి రూ.30 వేల వరకు ఖర్చవుతుందని రైతులు చెబుతున్నారు. ఇప్పటికే ఎకరాకు రూ.30 వేల వరకు నష్టపోయామని, ఒక సీజన్ పంట కూడా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీరు తొలగి, మళ్లీ పొలాన్ని సేద్యానికి సిద్ధం చేయాలంటే మరో 10 నుంచి 15 రోజులు పడుతుందని ఇక అక్టోబరులో రబీ పంటలు వేసుకోవాల్సిందేనని అంటున్నారు.

నాలుగు పళ్ల విభాగంలో విజేతలుగా కర్నూలు జిల్లా ఎడ్ల జత

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో మూడ్రోజులుగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఎడ్ల పందేలు ఉత్సాహంగా సాగుతున్నాయి. బుధవారం నాలుగు పళ్ల విభాగంలో పోటీలు నిర్వహించగా 13 జతలు పాల్గొన్నాయి. కర్నూలు జిల్లా తాండ్రపాడుకు చెందిన చిన్నరత్నం ఎడ్లజత 5100 అడుగుల దూరం లాగి మొదటి బహుమతి సాధించగా ప్రకాశం జిల్లా కొమరోలు మండలం పామూరుపల్లికి చెందిన గోపు వెంకటేశ్వరరెడ్డి ఎడ్లజత 4759.6 అడుగులతో రెండోస్థానంలో నిలిచాయి. నంద్యాల జిల్లా సంజాముల మండలం నుసాం గ్రామానికి చెందిన కొనుదోల హరినాథ్ రెడ్డి ఎడ్ల జతలు 4640.1 అడుగులతో మూడోస్థానం, వైఎస్ఆర్ కడప జిల్లా కలసపడుకు చెందిన బౌతి వెంకటరెడ్డి ఎడ్ల జత 4608.2 అడుగులతో నాలుగో స్థానం, పల్నాడు జిల్లా మాచవరం మండల కేంద్రానికి చెందిన అత్తులూరి లక్ష్మి తిరుపతమ్మ ఎడ్ల జత 4560.7 అడుగులతో ఐదో స్థానం, ప్రకాశం జిల్లా కారంచేడు మండలం కేసవరపాడుకు చెందిన గంట సుబ్బయ్య ఎడ్ల జత 4492.8 అడుగులతో ఆరో స్థానం, ప్రకాశం జిల్లా రాచర్ల మండలం ఉల్లపుఆకివీడు గ్రామానికి చెందిన లింగసాయి ఎడ్ల జత 4290.3 అడుగులతో ఏడవ స్థానం, ప్రకాశం జిల్లా రచార్ల మండలం అక్కపల్లెకు చెందిన బత్తుల భూపాల్ ఎడ్లజత 4200 అడుగులతో ఎనిమిదో స్థానంలో నిలిచాయి. విజేతలకు నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు.

బడిని తీర్చిదిద్దిన ఉత్తమ ఉపాధ్యాయునికి సత్కారం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

పల్నాడు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎన్.ఆదినారాయణను జిల్లా పరిషత్ కొప్పునూరు స్కూల్ కాంప్లెక్స్ ఛైర్పర్సన్, హెచ్ఎం ఐ.వినాగమణి, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు బుధవారం సన్మానించారు. నాగమణి మాట్లాడుతూ పోలేపల్లికి చెందిన ఆదినారాయణ 2017 నుండి సౌకర్యాలేమీలేని పల్నాడు జిల్లాలో అతి వెనుక పడ్డ ప్రాంతానికి చెందిన ద్వారకాపురి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్నారు. నోకాస్టు, లోకాస్ట్‌తో భోధనోపకరణాలు తయారుచేసి విద్యాబోధన చేస్తున్నారని చెప్పారు. అక్షర మాల, వర్ణమాలలు ద్వారకపురి పాఠశాలలో స్వయంగా పెయింట్ చేశారని, పాఠశాల ఆవరణంతా తెలుగు, గణితంలోని చతుర్విధ ప్రక్రియలతో ఎంతో ఆహ్లాదకరంగా తీర్చి దిద్దారని తెలిపారు. ఆయన గ్రామస్తులు, విద్యార్థుల అభిమానాన్ని పొందారని, ఆయన కృషికి గుర్తింపుగా ఉపాధ్యాయుధ్యాయ దినోత్సవం సందర్భంగా కలెక్టర్, ఎంపీ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ప్రదానం చేశారని తెలిపారు. కాంప్లెక్స్ సెక్రటరీ విశ్వనాథం, దస్రూ, వెంకటేశ్వర్లు, హుస్సేన్, కావేరి, అప్పారావు, రామ్మోహన్, యాసఫ్ పాల్గొన్నారు.

తాళ్లపల్లిలో స్వచ్ఛతా హి సేవ

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : మాచర్ల మండలం తాళ్లపల్లిలోసర్పంచ్ పసుపులేటి బ్రహ్మానాయుడు ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ అనంతరం సీజనల్ వ్యాధులు రాకుండా ప్రత్యేక పారిశుధ్య పనులు చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటరామయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అప్పుడు ఆందోళన.. ఇప్పుడు ఆనందం..

చిన్నారిని, తల్లిదండ్రులను సత్కరిస్తున్న తహశీల్దార్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

నెలలు నిండకుండా జన్మించిన బిడ్డ ప్రపంచ రికార్డులు పొందింది. 2017లో నెలలు నిండకుండా అవయవాలు రూపుదాల్చకుండానే జన్మించిన చిన్నారి ఆయత్ 2023-2024 విద్యాసంవత్సరంలో 197 రోజులు తరగతులు నిర్వహించగా అన్ని తరగతులకు హాజరై రికార్డు నెలకొల్పింది. విద్యాసంవత్సరంలో ఎల్‌కెజి చదివిన అయత్ వందశాతం హాజరై ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్ నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం పొందింది. విషయం తెలుసుకున్న తహశీల్దార్ చక్రవర్తి చిన్నారి ఆయత్‌ను, తల్లిదండ్రులు మస్తాన్‌వలి, షీబాలను సత్కరించారు. చిన్నారి అయత్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని ఎంఇఒ శ్రీనివాసరావు విద్యార్థినులకు సూచించారు. ఈ మేరకు సత్తెనపల్లి జెడ్‌పి బాలికల ఉన్నత పాఠశాలలో ఆయత్‌ను, తల్లిదండ్రులను అభినందించారు. కేరళకు చెందిన వ్యక్తి సత్తెనపల్లికి వచ్చి హోటల్‌ను నిర్వహిస్తూ ఇక్కడే స్థిరపడ్డారు. అతని కుమారుడు మస్తాన్‌వలి కూడా ఇక్కడే ఉంటున్నా తన సొంత ప్రాంతమైన కేరళకు చెందిన షీబా వివాహం చేసుకున్నారు. వీరికి అయత్ 500 గ్రామాల బరువుతో జన్మించగా రెండేళ్లపాటు తల్లిదండ్రులు ఇంట్లోనే ఇంక్యుబేటర్‌లో ఉంచి జాగ్రత్తగా కాపాడుకున్నారు. చిన్నారికి ఆరేళ్లు వచ్చాక కేరళలోనే పాఠశాలలో చేర్చగా ప్రస్తుతం యుకెజి చదువుతోంది.

వరదలకు 1.04 లక్షల మంది ప్రభావితం

(మొదటి పేజీ తరువాయి)

మరణించగా 3 గొర్రెలు, 5 పశువులు మృతి చెందాయని చెప్పారు. 873 ఇళ్లు ముంపునకు గురయ్యాయని, 6 పక్కా ఇళ్లు, 69 కచ్చా ఇళ్లు, 17 గుడిసెలు కొన్ని పాక్షికంగా మరికొన్ని పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. దెబ్బతిన్న ఇళ్లకు తక్షణ సాయం రూ.10 వేలు, వరదల్లో 15 శాతానికి మించి దెబ్బతిన్న ప్రతి ఇంటికి రూ.10 వేలు తక్షణ సాయం అందించనున్నట్లు తెలిపారు. పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లకు ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం ద్వారా కొత్త ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ఒక్కో గొర్రె/మేక నష్టానికి రూ.7,500, లేగదూడకు రూ.25 వేలు, వట్టి పశువుకు రూ.40 వేలు, పాడి పశువుకు రూ.50 వేలు అందిస్తామన్నారు. పరిహారాన్ని బాధితుల బ్యాంకు అకౌంట్లలో నేరుగా జమ చేస్తామన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, డీఆర్వో వినాయకం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

టార్గెట్ల పేరుతో వేధింపులు వర్ణనాతీతం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాలకు బదిలీ చేస్తామని, ఎపిఎఆర్‌లో గ్రేడింగ్ తగిస్తామని రకరకాలుగా వేధిస్తున్నారని విమర్శించారు. అనేక పోస్టాఫీసుల్లో సిబ్బంది పని చేయటానికి కుర్చీలు, బెంచీలు వంటి వసతులు కూడా లేవని, మారుమూల గ్రామాల్లో సరైన నెట్వర్క్ సదుపాయం లేకున్నా సిబ్బంది వారి వ్యక్తిగత మొబైల్ ఫోన్ నెట్వర్క్‌తో విధులు నిర్వర్తించాలని, ట్రైనింగ్ కోర్సులు పూర్తి చేయాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. టార్గెట్లు చేయడానికి కనీస అవసరాలైన ఫారాలు, పాసు పుస్తకాలను తగిన మోతాదులో సరఫరా చేయట్లేదని, దీంతో కొన్ని నెలల క్రితం అకౌంట్‌లు తెరిచిన ఖాతాదారులకు పాసు పుస్తకాలు నేటికీ అందజేయకపోవడం వంటి అనేక ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. టార్గెట్లకు యూనియన్లు వ్యతిరేకం కాదని, కానీ అవి యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలని, వేధింపులు ఉండకూడదని తపాలా శాఖ ఉన్నతాధికారులతో పదేపదే చెబుతున్నా దానికి అధికారులు అంగీకరిస్తూనే తర్వాత వేధింపులు చేస్తూనే ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేధింపులను ఎన్ఎఫ్‌పిఇ ప్రతిఘటిస్తూనే ఉందని, ఈ క్రమంలోనే టార్గెట్స్ పేరుతో ఉద్యోగులను ఒత్తిడి చేయకూడదని డైరెక్టరేట్ నుండి ఉత్తర్వులు వచ్చినా వాటిని అమలు చేయడంలో కింది స్థాయిలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా ఎపి సర్కిల్‌లో ఏడాదిన్నరగా వేధింపులు తారాస్థాయికి చేరాయని, దీనికి ఎన్ఎఫ్‌పిఇ గుర్తింపు రద్దు చేయటమే కారణమని తెలిపారు. డాక్ కర్మయోగి, ఐగాట్ కర్మయోగి పేర్లతో ఆన్లైన్ ట్రైనింగ్ కోర్సులు ప్రతినెలా పూర్తిచేయాలని ఒత్తిళు తెస్తున్నారని, ఈ కోర్సులు పూర్తి చేయడానికి ఇంటర్నెట్ సదుపాయం, మొబైల్ ఇవ్వట్లేదని తెలిపారు. ఈ కోర్సులు పూర్తి చేయకపోతే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని, జీతాలు ఆపేస్తామని ఇంకా అనేక రకాలుగా బెదిరిస్తున్నారని మండిపడ్డారు. ఈ వేధింపులపై దశల వారీగా ఆందోళనలు చేపడతామని తెలిపారు. అనంతరం డివిజనల్ అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డివిజనల్ యూనియన్ నాయకులు చుక్కా విద్యాసాగర్, ఎం.శ్రీనివాసరావు, ఎన్.వి.రాఘవేంద్ర, కరీముల్లా, ఉద్యోగులు పాల్గొన్నారు.

చిట్టి చేతులతో చెత్త పనులు

(మొదటి పేజీ తరువాయి)

చేయిస్తున్నారు. బడి బయట బాలలను గుర్తించి బడుల్లో చేర్పించాలనే ప్రచారం ఒకవైపు జరుగుతుండగా మరోవైపు ఇప్పటికే చదువుతున్న పిల్లల పట్ల నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఈ హాస్టల్లో 135 మంది విద్యార్థులున్నారు. వార్డెన్‌తోపాటు వాచ్‌మెన్, స్వీపర్, కుక్ ఇందులో పని చేస్తున్నారు. రూ.వేలకు వేలు వేతనాలు తీసుకునే వీరు తమ పనులను తాము చేయకపోగా విద్యార్థులను గదమాయించి వారితోనే పని చేయిస్తున్నారు. విద్యార్థులే తమ హాస్టల్ గదులను వంతుల వారీగా శుభ్రం చేసుకోవడం వారి రోజువారీ కార్యక్రమాల్లో భాగమైంది. హాస్టల్ వెలుపల గరికనూ వారే పారతో చెక్కుకోవడం, వ్యర్థాలను పక్కన పడేయడం వంటివి చేసుకుంటున్నారు. మంగళవారం ఉదయం ఒక విద్యార్థి తనకు మించిన బండరాయిని మోస్తూ కనిపించగా మరో విద్యార్థి మురుగు కాల్వ పక్కన పారతో పని చేస్తూ కనిపించాడు. దీనిపై వారిని వివరాలు అడుతుండగా రూ.70 వేల వరకూ జీతం తీసుకునే స్వీపర్ వచ్చి అదరగాణంగా మాట్లాడారు. ఇలాంటి వాటిపై తల్లిదండ్రులు గతంలోనే ఫిర్యాదులు చేసినట్లు తెలిసింది. అయినా పరిస్థితిలో మార్పురాకపోగా విద్యార్థులను సిబ్బంది దురుసుగా మాట్లాడుతూ వారితోనే పనులు చేయిస్తున్నారని అక్కడివారు చెబుతున్నారు. దీనిపై హాస్టల్ వార్డెన్ వై.శ్యామలను ప్రజాశక్తి వివరణ కోరగా పిల్లలు సరదాగా ఆ పనులు చేస్తున్నారని సమాధానమిచ్చారు. మీ పిల్లలతో అయితే ఇలా చేయిస్తారా? అని ప్రశ్నించగా మాట దాటవేశారు.

30, అక్టోబర్ 1న వర్సిటీలో జాతీయ సదస్సు

బ్రోచర్ ఆవిష్కరించిన వీసి గంగాధరరావు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ప్రొఫెసర్ కొత్త సచ్చిదానంద మూర్తి ఆఫ్రో- ఆసియన్ పిలాసఫీస్ అధ్యయన కేంద్రంలో జాతీయ సెమినార్‌ను నిర్వహిస్తున్నట్లు సెమినార్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.త్రిమూర్తి రావు తెలిపారు. పద్మ విభూషణ్ ప్రొఫెసర్ కొత్తా సచ్చిదానంద మూర్తి విజన్ ఆన్ ఫిలాసఫీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఫ్లెక్షన్స్ ఆన్ 21 సెంచరీ ఎడ్యుకేషనల్ పాలసీ ఇన్ ఇండియా అండ్ ప్లానింగ్ అనే అంశంపై సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 వ తేదీలలో సెమినార్ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు సెమినార్ బ్రోచర్‌ను ఉపకులపతి ఆచార్య కె.గంగాధరరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె. రత్నషీలామణి. రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్, ఆచార్య సి. హెచ్. స్వరూపరాణి, విశ్రాంత ఆచార్యులు, ప్రొఫెసర్ కె. సచ్చిదానంద మూర్తి అధ్యయనకేంద్రం పూర్వ సంచాలకులు ఆచార్య సి. నరసింహారావు, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ వి. దివ్యతేజోమూర్తి, అధ్యాపకులు కె. సోమశేఖర్, ఏ.వి వి ఎస్ స్వామీ, ఫిలంతరఫిస్ట్ గద్దె మంగయ్య, పూర్వ రిజిస్ట్రార్ ఆర్.

సాంబశివరావు, పరిశోధకులు పాల్గొన్నారు. పరిశోధక విద్యార్థులు, అధ్యాపకులు, సామాజిక వేత్తలు తమ పరిశోదనా పత్రాలను సెప్టెంబర్ 22 వ తేదీలోపు ksmvei 2024@gmail.com కి పంపవలసినదిగా సెమినార్ డైరెక్టర్ త్రిమూర్తి రావు కోరారు.

వర్సిటీలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిర్మూలన

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో బుధవారం వర్సిటీ ప్రాంగణంలో ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛతా హి సేవా 2024 లో భాగంగా ఎన్ఎస్ఎస్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని వీసి ఆచార్య కే గంగాధర రావు ప్రారంభించారు. ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సిహెచ్. రవికుమార్, యుగంధర్ రెడ్డి, డాక్టర్ సిహెచ్ డి. ఉమాశంకర్, సిహెచ్. పుణ్య శేకర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . అనంతరం 300 మొక్కలను నాటారు. ఈ మొక్కల నాటే కార్యక్రమంలో ఇన్చార్జి రెక్టర్ ఆచార్య కె.రత్న షీలామణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్, ఓ ఎస్ డి ఆచార్య ఆర్ వి ఎస్ ఎస్ ఎన్ రవికుమార్, ఎన్ఎస్ఎస్ ఇంచార్జి కోఆర్డినేటర్ డాక్టర్ దివ్య తేజోమూర్తి, సి డి సి ఇన్చార్జి డిన్ ప్రొఫెసర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీలో అట్టహాసంగా వనమహోత్సవం

500 మొక్కలు నాటాము : విసి గంగాధర్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బుధవారం వనమహోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వర్సిటీలో వనమహోత్సవాన్ని నిర్వహించారు. మొక్కలను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఇన్చార్జి రెక్టర్ ఆచార్య కె . రత్నషీలామణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి .సింహాచలం, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య సిహెచ్. స్వరూప రాణి, ఆచార్య కే. వీరయ్య, ఆచార్య పి .సిద్దయ్య మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వీసీ గంగాధర్ రావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో 500 వరకు మొక్కలను నాటినట్లు పేర్కొన్నారు. వీటిలో మామిడి, పనస, నేరేడు, సీతాఫలం వంటి మొదలైన ఫలవృక్ష జాతులతోపాటు వేప, పచ్చ తురాయి, గానుగ వంటి నీడనిచ్చే మొక్కలను కూడా ఉన్నట్లు వివరించారు. మొక్కలను ప్రతి ఒక్కరు నాటి పర్యావరణ పరిరక్షణతో పాటు మానవ మానవుడు కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. భవిష్యత్ తరాలు సుఖమయ ఆరోగ్య జీవనాన్ని గడపాలంటే నేటితరం అధిక సంఖ్యలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంపొందించాలని వీసి సూచించారు. ఈ వన మహోత్సవంలో వర్సిటీ బ్యూటిఫికేషన్ ఇన్చార్జి డాక్టర్ పి. సత్యనారాయణ రాజు, అధ్యాపకులు, అధికారులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

కారంపూడిలో గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - కారంపూడి

కారంపూడిలో గంజాయి అమ్ముతున్న ఇరువురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి ఒక కేజీ రెండు వందల గ్రాముల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. బుధవారం కారంపూడి సిఐ టి.వి శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం గంజాయి అమ్ముతున్న కాల్వ. మహేష్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా మాచర్లకు చెందిన లక్ష్మి శివనాగమణి అనే మహిళ వద్ద తను తీసుకు వచ్చినట్లు నిందితుడు తెలపడంతో ఆమెను కూడా అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు కారంపూడి సిఐ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కారంపూడిలో గంజాయి అధికంగా ఉందని తమ దృష్టికి వచ్చిందని దానిలో భాగంగా తమ సిబ్బందితో నిఘా పెట్టడంతో మహేష్ పట్టుబడినట్లు అయన తెలిపారు. కారంపూడిలోని మరికొందరి పై కూడా నిఘా ఉంచడం జరిగిందని త్వరలోనే వారిని సైతం అదుపులోకి తీసుకొని గంజాయి రహిత కారంపూడిగా తీర్చిదిద్దటమే తమ ప్రాథన లక్ష్యమని సి.ఐ అన్నారు. అదుపులోకి తీసుకున్న నిందితులను గురజాల సివిల్ కోర్టులో హాజరుపరచగా సివిల్ జడ్జి కే.వి.వి సత్యనారాయణ నిందితులకు 14 రోజులు రిమాండ్ విధించడం జరిగిందని అయన అన్నారు.

వైసిపి ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

వైసిపి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి గౌతం రెడ్డి ఆత్మీయ సమావేశం బుధవారం ప్రత్తిపాడు నియోజక వర్గ పార్టీ కార్యాలయంలో జరిగింది. 2025 సంవత్సరం - మార్చి నెలలో జరగనున్న ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు అవగాహన సమావేశంలో వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి పూనూరి గౌతమ్ రెడ్డి పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు బాలసాని కిరణ్ కుమార్ మాట్లాడుతూ ముందుగా గ్రాడ్యుయేట్స్ ఓటు నమోదు చేసుకునేలాగా చూడాలన్నారు. వైసిపి జిల్లా అధ్యక్షులు మందపాటి శేషగిరి రావు , వైసిపి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు, మండల కన్వీనర్లు సమావేశంలో పాల్గొన్నారు.

Notice
IN THE COURT OF THE V ADDL.DIST.JUDGE:: GUNTUR
A.S No: 237/ 2018

Between:
Faizulla Khan(died) & Others …..Appellants
And
Mohammad Fakruddin & Others ….Respondents

To,
R-7: M/s.New Balaji Industries Rep.by Managing Partner Kakaraparthi Uma Maheswara Rao, S/o.Not Known, R/o.Door No.80-8-328, 7th lane R.Agraharam, Lalapet, Guntur.
R-8: Jamruth Begum, W/o.Mohammad Gayasuddin,R/o.17-81-27, Babaji Mattam Road, Old Guntur, Guntur.

పై నెంబరు అప్పీలు దావాలో 7 & 8 రెస్పాండెంట్స్ అయిన మీకు పై కోర్టు వారి ద్వారాను అనేక సార్లు నోటీసులు పంపించినను మీకు ముట్టనందున మీకు నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:01-10-2024 కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:01-10-2024

దొద్దాల కోటేశ్వరరావు,
అప్పీలెంట్స్ తరపు అడ్వకేట్,
రాజేంద్రనగర్, గుంటూరు.

మహారాజశ్రీ గౌరవ మోటార్ యాక్సిడెంట్స్ క్లయిమ్స్ ట్రిబ్యునల్ స్పెషల్ ఉమెన్ కోర్టు కమ్ 5వ అదనపు జిల్లా జడ్జి అండ్ సెషన్స్ జడ్జి వారి కోర్టు, ఖమ్మం
MATOP No. 161/2023

బిట్వీన్
కామల్ల ఉప్పలయ్య …. క్లయిమ్ పిటీషనర్
మరియు
1) చెవుల చిన్న నాగసైదులు
2) అందె కోటి వెంకటేశ్వరరావు
3) HDFC ERGO జనరల్ ఇన్సూరెన్స్ కం. లిమిటెడ్ రిప్ర బై ఇట్స్ బ్రాంచి మేనేజర్, హైదరాబాద్
….. రెస్పాండెంట్స్

నోటీసు

R2 : అందె కోటి వెంకటేశ్వరరావు, తండ్రి : మస్తాన్‌రావు, వయస్సు : మేజర్, వృత్తి : ఓనర్ ఆఫ్ మారుతి కార్, బేరింగ్ నెం. TS03 FC 8322 , నివాసం : నాగవరం గ్రామం, క్రోసూరు మండలం, గుంటూరుజిల్లా - 522412.

పైన తెలిపిన క్లయిమ్ పిటీషనర్, రెస్పాండెంట్ నెం.2 అయిన మీపై మోటార్ వాహన ప్రమాద నష్టపరిహారం కొరకు పైన తెలిపిన కోర్టువారి నందు దావా దాఖలు పరిచినారు. ఇట్టి దావాలో మీ హాజరు కొరకు ది. 01-10-2024న వాయిదా వున్నది. ఆ రోజున మీరు స్వయంగా గానీ, లేక న్యాయవాది ద్వారా గానీ ది. 1-10-2024న ఉదయం 10-30 గం.లకు పైన తెలిపిన కోర్టువారి ఎదుట హాజరు కాగలరు. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి అనుమతితో)

తుళ్ళూరి కృష్ణారావు,
న్యాయవాది, ఖమ్మం.
సెల్ నెం : 99595 83995

IN THE DEBT RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM.
M.A.NO: 29/2024 IN S.A.NO: 73 OF 2024

Between:
Ramineni Gaury Srinadh Chowdary, S/o. Subba Rao,Dr.No: 1-2-39, 2nd Lane, JKC Nagar, Guntur City, Guntur District. ..Applicant

And:

1. IIFL Home Finance Ltd, Sri Sai Complex, Lakshmi Puram Main Road, beside Nightingale Hospital, 1st Floor, Guntur, represented by its Authorised officer and Collection Mananger, Boddapati Narendra. ..Respondent No.1 / Bank
2. Mrs. Pathan Shaheena Khatun, d/o. Pathan Kaffrulla Khan, W/o. Shaik Kowsar, Dr.No: 8-76-2, Mustafa nagar, Near BSNL Office, Kotha Peta Rural, Chirala, Bapatla District. Pin-523157. ...Respondent No.2 / Auction Purchaser
3. Pothuguntla Aruna, W/o. Sambasiva Rao, Dr.No: 11-898/7/2, 4th Lane, Dwaraka Nagar, Amaravathi Road, Guntur City, Guntur District. ..Respondent No.3 / Borrower.

NOTICE TO 3RD RESPONDENT

1. Whereas the above named applicant has filed the above S.A.NO:73 OF 2024 under Sec.17 of SARFAESI Act and the M.A.No: 29 of 2024 before the Honorable Debt Recovery Tribunal, Visakhapatnam.
2. Whereas the 3rd respondent herein is requested to take notice that the said M.A.No: 29 of 2024 will be taken up for hearing by the Tribunal at 10:30 a.m. on 23-10-2024.
3. You are hereby required to appear in person or by a Pleader/ Advocate duly instructed, as the case may be at the aforesaid time and place. If you do not appear on the date of hearing, the application shall be decided in your absence.

N.RAMESH BABU
ADVOCATE FOR THE APPLICANT/ 3 RD PARTY

పబ్లిక్ నోటీసు
ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్
(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క అనుబంధ సంస్థ) రి.నెం. **ABC-CS/006/2015,**
H.O. ABCCS, Endowments Commissionersate Campus, Gollapudi, Vijayawada, Krishna (D), A.P - 521 225, Ph : 0866-6650307
B.O : ABC-CS, # D. No. 12-1-16/A, Beside UBI, Prakash Nagar, Narasaraopet, Palnadu Dist, AP-522601, Ph:08647-231005.

ఈ ప్రకటనలోని వారి తాలూకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తి సొసైటీ నందు తనఖా పెట్టి, అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్తి తనఖాపై సొసైటీవారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజుల లోపుగా లిఖిత పూర్వకంగా వారి అభ్యంతరములను రిజిష్టరు పోస్టు విత్ ఎక్నాలెడ్జ్‌మెంట్ ద్వారా మా సొసైటీకి తెలియపర్చవలసినదిగా కోరుతున్నాము.

వ.నెం.	పేరు - ఇంటి అడ్రస్	స్థిరాస్తి వివరములు
	Sri Janapati sivaramakrishna, GL No.79516 S/o. Sri Janapati Lakshmi Narasimha Murthy Cell: 9704698701 / 9704192103	The property an extent of 60 sq. Yard of house site long with RCC roofed ground anf first floor building therein, in RS no.577/1B, Door no. 4-58, Asst No.1132000985, Revenue ward no.6, Sivalayam street, Bandla Bazar, Block no.4, Piduguralla Village and Municipality, Palnadu District. **Value Rs. 21.00 Lakhs**

Narasaraopet
Dt. 19/09/2024

Sd/- K RAMAKORESWARA RAO
Branch Manager
9281400350/9294450350

ESWAR COLLEGE OF ENGINEERING
COLLEGE CODE **JE**
Approved by AICTE, New Delhi & Affiliated to JNTUK Kakinada, AP

Website: www.eswarcollegeofengg.org, Email: eswarcollegeofengg@gmail.com
KESANUPALLI VILLAGE, NARASARAOPET - 522459 Palnadu Dist,AP.
Contact: 9963634414, 9885578652

APEAPCET-2024 SPOT ADMISSIONS

The vacant seats in I B.Tech course **(CIVIL, EEE, ME, ECE, CIA, CSG, CSM, CSE, AGR & AME)** Institutional spot admissions will be conducted for the vacant seats likely to arise out of leftover/not reported/dropouts candidates.

Interested and eligible students, who have not taken admission anywhere so far, can come to college for spot admission on or before 26-09-2024. Admissions will be made as per the rules & guidelines given by APSCHE/Convenor-APEAPCET-2024.

Sd/- PRINCIPAL

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, పెదవడ్లపూడి గ్రామ డోర్ నెం.6-12రు కాపురస్తులు శరణు సుభాష్ చంద్రబోస్ గారి కుమారులు 1.రామ్‌చంద్, 2.రవిచంద్, 3.అమర్‌చంద్ గార్లు మరియు హైదరాబాద్, అమీర్‌పేట, యూసఫ్ కాలనీ, డోర్ నెం.13-20రు కాపురస్తురాలు కనగాల శివరామకృష్ణ గారి భార్య 4.కనగాల వసుమతి గార్ల ద్వారా సంజాయిషి పొంది తెలియజేయునది ఏమనగా ది.04-05-2015వ తేదీన మా క్లయింట్స్ 1, 2, 3 వార్లకు నాయనమ్మ మరియు 4వ వారైన వసుమతి గారికి తల్లి అయిన శరణు సూర్యనారాయణ గారి భార్య శరణు శీతారావమ్మ వురఫ్ రాజసీతమ్మ రిజిష్టరు డాక్యుమెంటునెం.77/2015 యస్.ఆర్.ఒ. మంగళగిరి నందు వీలునామా వ్రాసి ది.24-05-2020వ తేదీన మరణించినారు. ఈ వీలునామా ప్రకారం పెదవడ్లపూడి గ్రామ డి.నెం.180/2ఎ బాపతు య.2.14 సెంట్లలో పై తెలిపిన 1, 2, 3 వార్లకు య.1.07 సెంట్లు, 4వ వారైన వసుమతి గారికి 1.07 సెంట్లు సంక్రమించినది. సదరు పై ఆస్థికి సంబంధించి మా క్లయింట్స్ కాక ఎవరికైనా ఏవిధమైన హక్కులు గాని, అభ్యంతరములు గాని ఉన్నచో 15రోజుల లోపు, మంగళగిరి తహశీల్దార్ గారికి గాని, ఈ క్రింది వారికి గాని తెలియజేయవలెను. ఆ తరువాత వచ్చిన అభ్యంతరములు చెల్లనేరవు.

షెడ్యూలు: గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, పెదవడ్లపూడి గ్రామడి.నెం.180/2ఎరు బాపతు య.2.14 సెంట్ల మా క్లయింట్స్‌కు రాబడిన భూమికి హద్దులు:
తూర్పు:- పంట కాలువ హద్దు
దక్షిణం:-శరణు సుభాష్ చంద్రబోస్ గారి భూమి హద్దు
పడమర:-మక్కెన కృష్ణవేణి గారి భూమి హద్దు
ఉత్తరం:- నంబూరు హైలెవల్ ఛానల్ హద్దు

ఇట్లు
దండా కిషోర్ కుమార్,
అడ్వకేట్, మంగళగిరి,
సెల్:9705306778

జాతీయ స్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీలకు ఒప్పిచర్ల జెడ్‌పి విద్యార్థిని

ప్రజాశక్తి - కారంపూడి

ఉమ్మడి ప్రకాశం జిల్లా, జె.పంగులూరులో ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ ఖోఖో బాల, బాలికల రాష్ట్ర జట్ల ఎంపికలు జరిగాయి. ఇందులో భాగంగా ఒప్పిచర్ల జెడ్‌పి పాఠశాలకు చెందిన 8 వ తరగతి విద్యార్థిని పాశం శివమణి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సబ్ జూనియర్ ఖోఖో బాలికల జట్టుకు ఎంపికైనట్లు హెచ్‌ఎం విజయ లలిత తెలిపారు. రాష్ట్ర జట్టుకు ఎంపికైన శివమణి ఈనెల 18 వ తేదీ నుండి 26వ తేదీ వరకు కృష్ణా జిల్లా గుడివాడలో శిక్షణ పొంది అనంతరం సెప్టెంబర్ 28 తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జార్ఖండ్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు పిఇటి చిన్న రత్తయ్య వివరించారు. ఈ మేరకు శివమణికి బుధవారం పాఠశాలలో అభినందన సభ జరిగింది. ఉపాధ్యాయులు ఆషా, దుర్గాదేవి, నిర్మల, రమాదేవి, అబ్దుల్ రఫి, అంజిరెడ్డి, హనుమంతురావు, కిరణ్ కుమారి, సౌజన్య, సునీత, బలరాం, సీత మహాలక్ష్మి, సంధ్యా అభినందించారు.

20, 21 తేదీల్లో మండల స్థాయి క్రీడా పోటీలు

ప్రజాశక్తి-రొంపిచర్ల

స్థానిక జెడ్‌పి పాఠశాలలో ఈ నెల 20, 21 తేదీల్లో అండర్-14 విభాగంలో మండల స్థాయి స్కూల్ గేమ్స్‌కు క్రీడాకారుల ఎంపిక జరుగుతాయని హెచ్‌ఎం బి.ఎం సుభానీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 7 క్రీడాశాంశాల్లో పోటీలు ఉంటాయని, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, షటిల్, చెస్, యోగా, అథ్లెటిక్స్ తదితర ఆటలను పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వం గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు సంబంధిత ధ్రువపత్రాలతో హాజరు కావాలని కోరారు.

యాక్టీవ్ లెర్నింగ్‌పై ఐగ్రో అంతర్జాతీయ పాఠశాలలో శిక్షణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం చిలకలూరిపేట రోడ్డులోని కేసానపల్లి గ్రామ పరిధిలో గల ఐగ్రో అంతర్జాతీయ పాఠశాలలో బుధవారం సిబిఎస్ఇ సిబ్బందిచే ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. రిసోర్స్ పర్సన్స్‌గా ప్రిన్సిపల్ న్యాట్కో స్కూల్ ఆఫ్ లెర్నింగ్ గొల్లముడిపాడు మదన్ కుమార్, భీమవరం భారతీయ విద్యా భవన్ ప్రిన్సిపల్ ఎల్‌వి.రమాదేవి వ్యవహరించి యాక్టివ్ లెర్నింగ్ అనే అంశంపై శిక్షణిచ్చారు. హైదరాబాద్ నుండి పాఠశాల చైర్మన్ పల్లబోతుల వెంకట్, అమెరికా నుండి వైస్ చైర్మన్ మురళిబాబు వర్చువల్‌గా మాట్లాడారు. ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు బోధించడం ద్వారా బోధనలో కొత్త అంశాలు ఉపాధ్యాయులకు తెలుస్తాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డి.వి. శేషసాయి, వైస్ ప్రిన్సిపాల్ యండ్లూరి చంద్రబాబు, ఏఓ విశ్వనాథ్, సాయిబాబా, సాయి, ముస్లిం మైనారిటీ జె.ఏ.సి నాయకులు ఎస్.కె. జిలాని మాలిక్, అధ్యాపకులు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు

పరిశ్రమల్లో తనిఖీలు చేసి నివేదించండి : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు, ప్రాణ నష్టం అరికట్టేందుకు అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. పరిశ్రమల నిర్వహణపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం జిల్లా కేంద్రమైన నరసరావుపేట కలెక్టరేట్‌లో కార్మిక శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రమద భరిత పరిశ్రమల్లో సమగ్ర తనిఖీలు నిర్వహించాలన్నారు. సిబ్బంది ఆరోగ్యం, రక్షణ, సంక్షేమంపై దృష్టి పెట్టాలన్నారు. తనిఖీల అనంతరం శాఖలవారిగా నివేదికలు అందచేయాలని, వాటిని ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. 2022లో వచ్చిన ప్రభుత్వ ఉత్తర్వుల తర్వాత ఎన్ని పరిశ్రమలు తనిఖీ చేశారనే వివరాలు అడిగారు. జిల్లాలో గుర్తించిన 25 ప్రమాద భరిత పరిశ్రమల్లో నిర్దేశిత ప్రణాళిక ప్రకారం సంబంధిత శాఖలు తనిఖీలు నిర్వహించాలన్నారు. పిడుగురాళ్లలో కాలుష్యం ఎక్కువగా ఉందని, కాలుష్య నివారణకు తగు చర్యలు తీసుకోవాలని పర్యావరణ శాఖాధికారిని ఆదేశించారు. తనిఖీలపై సంబందిత శాఖల అధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. సమావేశంలో కార్మిక శాఖాధికారి ధనలక్ష్మి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు నారాయణ, విద్యుత్, పోలీస్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, బాయిలర్స్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కేసులు

లింగ నిర్ధారణకు పాల్పడితే కేసులతో పాటు కఠిన చర్యలు తప్పవని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి మల్టీ మెంబెర్ అప్రొప్రైట్ ఆధారిటీ, జిల్లాస్థాయి సలహా కమిటీ సంయుక్త సమావేశం బుధవారం జరిగింది. సమావేశానికి చైర్మన్ హోదాలో అధ్యక్షత వహించిన కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తున్నా వివక్ష తొలగకపోవడం బాధాకరమన్నారు. లింగ నిర్ధారణ చేసుకుని భ్రూణహత్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. గర్భస్థ లింగ నిర్ధారణకు పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. అన్ని స్కానింగ్ సెంటర్లలో వైద్యారోగ్య శాఖాధికార్లు తరచూ తనిఖీలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు 164 ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రులు లింగ నిర్ధారణ చట్టం పరిధి కింద అనుమతులు పొందాయని, వీరంతా చట్ట ప్రకారం అన్ని రకాల రికార్డులనూ సరిగా నిర్వహించేలా చూడాలని చెప్పారు. కొత్తగా 13 స్కాన్ సెంటర్లకు, 10 రెన్యువల్స్‌కు, 13 మార్పుల కోసం నమోదు చేసుకున్న వారికి లింగ నిర్ధారణ చట్టం కింద అనుమతులు మంజూరు చేశారు. సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రవి, నోడల్ ఆఫీసర్ డాక్టర్ బి.గీతాంజలి డిసిహెచ్‌ఎస్ డాక్టర్ మంత్రు నాయక్, రెడ్‌క్రాస్ సొసైటీ డాక్టర్ ఎం.వసంత కిరణ్, ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు)జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శివకుమారి, గైనకలాజిస్ట్ డాక్టర్ ఎ.శోభారాణి, చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ లక్ష్మణరావు, డిప్యూటీ డెమో కె.సాంబశివరావు పాల్గొన్నారు.

భాషపై మక్కువ, గణితంపై పట్టు పెంచాలి : డిఇఒ

రికార్డులను పరిశీలిస్తున్న డిఇఒ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-యడ్లపాడు

ఉపాధ్యాయులు ప్రణాళికలు రూపొందించుకుని సకాలంలో పాఠ్యాంశాలను బోధించడంతో పాటు విద్యార్థుల సామర్థ్యం తెలుసుకొని వెనుబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని లింగరావుపాలెం జెడ్‌పి పాఠశాలను ఆయన బుధవారం తనిఖీ చేశారు. ఎస్‌జిటి ఉపాధ్యాయులతో కాంప్లెక్స్ రీ ఆర్గనైజేషన్ ప్రక్రియ గురించి చర్చించారు. మాతృ భాషపై ఆసక్తి, గణితశాస్త్రంపై పట్టును విద్యార్థులు సాధించేలా వారిలో సామర్థ్యాలను పెంచాలని చెప్పారు. బడి బయట పిల్లలను గుర్తించాలని, అక్షరాస్యత శాతం పెంపొందించేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు గణిత బోధనను పరిశీలించారు. గణితశాస్త్రంలో విద్యార్థుల సామర్థ్యాన్ని ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించి విద్యార్థులకు ఆయనే వడ్డించారు.

25న చెకుముకి ప్రతిభా పరీక్ష

ప్రజాశక్తి - వినుకొండ

జన విజ్ఞాన వేదిక (జెవివి) ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సంబరాల వాల్‌పోస్టర్లను స్థానిక ఎన్‌ఎస్పీ కాలనీ పాఠశాలలో జెవివి సభ్యులు బుధవారం ఆవిష్కరించారు. అధ్యక్షులు జి.కమలారామ్ మాట్లాడుతూ 8, 9, 10 తరగతుల సైన్స్ విద్యార్థులకు పాఠశాల స్థాయిలో ఈ ప్రతిభా పరీక్షలను ఈనెల 25వ తేదీన నియోజకవర్గంలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తామన్నారు. అనంతరం మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీలు ఉంటాయని చెప్పారు. విద్యార్థుల్లో వైజ్ఞానిక స్పృహను పెంపొందించేందుకు జెవివి కృషి చేస్తోందన్నారు. పరీక్షలు ఆయా తరగతుల సిలబస్, జనరల్ నాలెడ్జ్ పై ప్రశ్నలు ఉంటాయని కార్యదర్శి బి.రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అప్పరాజు నాగేశ్వరరావు, భగవాన్‌దాస్, జ్యోతి, పాఠశాల హెచ్‌ఎం రమేష్ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎన్‌ఎంఎంఎస్ పరీక్షకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈ ఏడాది డిసెంబర్ 8న జరుగనున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, ఈ నెల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పల్నాడు జిల్లా విద్యా శాఖాధికారి ఎం.వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుకు ఆన్‌లైన్ అప్లికేషన్‌ను ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్‌సైట్ www.bse.ap.gov.inలో గత నెల 5 నుండి అందుబాటులో ఉందని పేర్కొన్నారు. పరీక్షకు నమోదుకు సంబంధించి ఈ నెల 24 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ప్రింటెడ్ నామినల్ రోల్, ఒరిజినల్ ఎస్‌బిఐ కలెక్ట్ రశీదును పల్నాడు జిల్లా విద్యా శాఖాధికారి వారి కార్యాలయంలో ఈ నెల 27 లోగా అందజేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, వసతి సౌకర్యం లేని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతూ, కుటుంబ వార్షిక ఆదాయం రూ. 3.50 లక్షల లోపున్న విద్యార్థులు పరీక్షకు అర్హులని తెలిపారు. నమోదు చేసే సమయంలో విద్యార్థి ఆధార్ కార్డ్‌లో ఉన్న విధంగానే విద్యార్థి పేరు నమోదు చేయాలని, దరఖాస్తు చేసుకొనుటకు ధ్రువపత్రాలేమీ అవసరం లేదని, పరీక్ష రాసే సమయానికి అన్ని ధ్రువపత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. పరీక్ష రుసుం ఓసీ, బీసీ విద్యార్థులు రూ.100, ఎస్సీ, ఎస్టీలు రూ.50 చెల్లిం చెల్లించాలని పేర్కొన్నారు. 2022-23 విద్యా సంవత్సరంలో 169 మంది విద్యార్థులు, 2023-24 లో 171 మంది విద్యార్థులు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష స్కాలషిప్ క్రింద ఏడాదికి రూ.12 వేలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఇప్పటికి ఈ ఏడాదికి 1866 మంది విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారని, మరింతమంది దరఖాస్తు చేసుకునేలా హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ప్రోత్సమించాలని సూచించారు. మరిన్ని వివరాలకుపైన తెలిపిన వెబ్‌సైట్ లేదా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

జిల్లా స్థాయి యోగా పోటీల్లో ఎంఎం రెడ్డి స్మారక ఫార్మసీ కళాశాల విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెం గ్రామ పరిధిలోని ఎంఎం రెడ్డి స్మారక ఫార్మసీ కళాశాల విద్యార్థినులు ప్రతిభ చూపారని కాలేజీ కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాస్‌రెడ్డి బుధవారం తెలిపారు. రిథమిక్ యోగాసన విభాగంలో డి.ఉష ప్రథమ బహుమతి, ట్రెడిషనల్ యోగాసన విభాగంలో ద్వితీయ బహుమతి, బి.శ్రీ దీప్తి రిథమిక్ విభాగంలో ప్రథమ బహుమతి, ట్రెడిషనల్ ఈవెంట్ లో తృతీయ బహుమతి సాధించినట్లు చెప్పారు. ఆధునిక యుగంలో శారీరక ఉల్లాసం, మానసిక వికాసం, ప్రశాంతతకు, ఏకాగ్రత పెంపొందించడం కోసం యోగా ఎంతో ఉపయోగపడుతుందని శాంతిశ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ భార్గవ భూషణ్ మాట్లాడుతూ శారీరిక దృఢత్వంతో పాటు మానసిక పరిపుష్టి మనిషి యొక్క స్థిరత్వం కోసం యోగాసనాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. తమ కళాశాలలో యోగా పట్ల అవగాహన కల్పిస్తూ యోగా శిక్షణకు అవసరమైన వసతులు కల్పిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డీన్ డాక్టర్ ఎం.లక్ష్మీ సురేఖ, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలపై అవగాహన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు గురించి కిశోర బాలికలకు సత్తెనపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కల్పించారు. బాలల హక్కులు, చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 ఉపయోగాలు గురించి ఎసిడిపిఒ సంతోష కుమామారి వివరించారు. మానవ అక్రమ రవాణా, పోక్సో చట్టం, స్వీయరక్షణపై వివరించారు. పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని చెప్పారు. పౌష్టికాహారం ఉపయోగాలు వివరించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆర్.అరుణ, ప్రశాంతి, హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ ప్రసన్న రాణి పాల్గొన్నారు.

ముంపు బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి - మంగళగిరి : ఇటీవల కురిసిన వర్షాల వల్ల మంగళగిరిలో మగ్గాల గుంటలోకి నీళ్లు వచ్చి ఉపాధి కోల్పోయిన వారందరికీ రూ.25 వేలు, నివాస ప్రాంతాల్లో నీటమునిగిన గృహాలకు రూ.50వేలు నష్టపరిహారం ప్రభుత్వం ఇచ్చి ఆదుకోవాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. బుధవారం రాత్రి మంగళగిరి సిపిఎం పట్టణ కమిటీ సమావేశం సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రామారావు తన ప్రసంగానికి కొనసాగిస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా నెల మొత్తం కురిసే వర్షం ఒక్కరోజు కురిసి ఇళ్లను ముంచేశాయని అన్నారు. మంగళగిరి పట్టణంలో రత్నాల చెరువు, శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కాలనీ, పాత మంగళగిరి పల్లపు ప్రాంతాలు, టిడ్కో గృహాలు జలమయం అయ్యాయని అన్నారు. ఉపాధి కోల్పోయిన వారందరినీ ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. చేనేత కార్మికులకు ఉచితంగా 200 యూనిట్లకు కరెంటు ఉచితంగా అందజేయాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత ఎన్నికల్లో సీట్లు తగ్గినప్పటికీ దూకుడు తగ్గడం లేదని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల

మాట్లాడుతున్న పాశం రామారావు

తర్వాత ఇటీవల 14 అసెంబ్లీ నియోజకవర్గాలకు దేశవ్యాప్తంగా ఎన్నికలు జరిగితే బిజెపి ఘోరంగా ఓడిపోయిందని, అయిన ప్పటికీ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విధానంలో మార్పు రావడంలేదని విమర్శించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చంగయ్య, సిపిఎం నాయకులు పిల్లలమర్రి బాలకృష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ, వివి జవహర్లాల్, పట్టణ కమిటీ సభ్యులు ఎం చలపతిరావు, టి శ్రీరాములు, ఎస్ గణేష్, జె శివ భవనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు చెక్కు అందిస్తున్న కొత్తమాసు కుమార్ కుటుంబ సభ్యులు

నటరాజ్ జ్యూయలర్స్ రూ.5 లక్షల విరాళం

ప్రజాశక్తి - తెనాలి

పట్టణానికి చెందిన వ్యాపార దిగ్గజం నటరాజ్ జ్యూయలర్స్ (కెటిడి) ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.5 లక్షలు విరాళాన్ని అందించింది. రాష్ట్రవ్యాప్తంగా వరద బాధితులకు విరాళాలు ముఖ్యమంత్రి సహాయ నిధికి స్వచ్ఛందంగా అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నటరాజ్ జ్యుయలర్స్ అధినేత కొత్త మాసు కుమార్ స్పందించారు. ఆయన ఇరువురు తనయులు కొత్తమాసు మణిశంకర్, కొత్తమాసు రఘురాం, కోడలు దివ్య, కూతురు స్వేచ్ఛతో కలిసి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ సమక్షంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును క్యాంప్ కార్యాలయంలో కలిశారు. రూ.5 లక్షల చెక్కును సీఎంకు స్వయంగా అందించారు. దాతలను ముఖ్య మంత్రి అభినందించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నప్పుడు దాతల దాతృత్వం గొప్పదని ప్రశంసించారు.

నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలని అధికారులకు వినతి

ప్రజాశక్తి -తాడికొండ

తాడికొండ మండలంలో వినతి పత్రం ఇస్తున్న కె అజయ్‌కుమార్ తదితరులు

రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని మోత డక, నిడు ముక్కల, పొన్నెకల్లు సచివాలయాలలో వినతిపత్రం అందిం చారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ భారీ వర్షాలు వల్ల కృష్ణా నది వరదలతో వాగులు కాలువలు పొంగి గ్రామాల్లో పంటలు దెబ్బతిన్నాయన్నారు. కొండవీటి వాగు ముంపు వలన తాడికొండ మండలంలో వందలాది ఎకరాలు దెబ్బతిన్నాయని దీని వలన రైతులను కౌలు రైతులను తీవ్ర పంట నష్ట పోయారన్నారు. ఈ నేపథ్యంలో పత్తికి రూ.40 వేలు అపరాలకు 20 వేలు ఇచ్చి వారిని ఆదుకోవాలన్నారు. బ్యాంకు పంట రుణాలు మాఫీ చేసి రుణాలు ఇవ్వాలని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేలు వెంటనే సహాయం అందించాలని అన్నారు. విద్యుత్తు మోటార్లకు స్మార్ట్ మీటర్లు పెట్టెందుకు తెచ్చిన జీవో నెంబర్ 22 వెంటనే రద్దు చేయాలన్నారు. కొండవీటి వాగు ముంపును గురవుతున్న పంటలను కాపాడటానికి శ్వాశ్వత పరిష్కారం చూపాలన్నారు. పాడి పరిశ్రమను కాపాడుకునేందుకు పాడి రైతులకు సబ్సిడీపై రుణాలు ఇచ్చి ఉచితంగా దాణా అందించాలని, లీటరు పాలకు పాడి రైతుకు రూ.5 చొప్పున బోనస్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సంఘం మండ ల నాయకులు చింతల భాస్కరరావు, అంజిరెడ్డి, బి భద్రయ్య,అంజి రెడ్డి, జోషి ,వెంకట్రావు, శీను పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

అధిక వర్షాలకు పంటలు మునిగి దెబ్బతిన్న రైతులని ఆదుకోవాలని దుగ్గిరాల గ్రామ సచివాలయం కార్యదర్శి

దుగ్గిరాలలో వినతి పత్రం ఇస్తున్న నాయకులు

శరత్‌కి బుధవారం ప్రజాసంఘాల నాయకులు అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం నాగమల్లేశ్వరరావు రైతు సంఘం మండల కార్యదర్శి వైబ్రేమేశ్వరావు మాట్లాడారు. ఆగస్టు చివరి నెలలో కురిసిన, అధిక వర్షాలకు దుగ్గిరాల మండల గ్రామాలలో వరి సుమారుగా 2600 ఎకరాలు దెబ్బతిందని వాణిజ్య పంటలు 200 ఎకరాలు దెబ్బతిన్నాయని దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని, మినుము పంట దెబ్బతిన్న రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ద్వారా విత్తనాలు అందించాలని, కోరారు. కార్యక్రమంలో వి.శేషగిరి కే.అబ్రహం పాల్గొన్నారు.

భాష్యంలో గణేష్ విగ్రహ నిమజ్జనం

ప్రజాశక్తి-గుంటూరు : భాష్యం మెయిన్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహ నిమజ్జన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. భాష్యం విద్యా సంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ వినాయకుడిని దర్శించుకున్నారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం లడ్డూ వేలంపాట నిర్వహించగా, రూ.36వేలకు భాష్యం రామకృష్ణ కుమారుడు భాష్యం సాకేత్‌రామ్ పాడారు. నిమజ్జన కార్యక్ర మంలో భాష్యం రామకృష్ణ తల్లి పేరమ్మ చేతులమీదుగా అన్నప్రసాదం అందచేశారు.

30న గుంటూరులో పంచాయతీ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఆరు నెలల నుండి మండలంలోని పంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వలేదని, తక్షణమే జమచేయాలని ఎపి గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాసరావు డిమాండ్‌చేశారు. బుధవారం ఫిరంగిపురం పంచాయతీ కార్యాలయంలో నాయకులు బి అబ్రహం అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో శ్రీనివాసరావు ప్రసంగించారు. పంచాయతీ వర్కల్లో ఒకరిద్దరు తప్ప మిగతా వారంతా పర్మినెంట్ కానివారేనని కనీస వేతనం లేకుండా టెండర్ పార్ట్ టైం గ్రీన్ అంబాసిడర్ ల పేరుతో శ్రమ దోపిడీ చేస్తున్నారని మార్చి చివరి నాటికి పూర్తి కావాల్సిన టెండర్ ప్రక్రియ కొన్ని పంచాయితీల్లో ఇప్పటికీ ప్రతిపాదనలో పై కమిటీకి పంపించలేదన్నారు. నెలల పర్యంతం జీతాలు ఇవ్వకుంటే వారు ఎలా బ్రతుకుతారని ప్రశ్నించారు. పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆలిండియా కమిటీ పిలుపులో భాగంగా 30వ తేదీన జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించే మహాధర్నాను పంచాయతీ కార్మికులు

పంచాయతీకార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న సంఘం నాయకులు చింతల శ్రీనివాసరావు

పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు డి సామ్యేలు, ఎస్‌కె మీరావలి, వి సతీష్, సునీత ఏసమ్మ తదితరులు పాల్గొన్నారు.



నల్లమడ వాగు గండి వెంటనే పూడ్చాలి

ప్రజాశక్తి - పెదనందిపాడు

కొండపాటూరు వద్ద నల్లమడ వాగుకు పడిన గండిని వెంటనే పూడ్చాలని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు కోరారు. బుధవారం కాకుమాను మండలంలోని కొండపాటూరు, కాకుమాను, కొమ్మూరు గ్రామ సచివాలయాల అధికారులకు రైతుల, కౌలు రైతుల సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటశివరావు మాట్లాడుతూ గత సంవత్సరం మిచౌంగ్ తుపానుప్రభావంతో కొండపాడూరు వద్ద నల్లమడ వాగుకు గండిపడి రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని తెలిపారు. అప్పటినుండి డ్రైనేజ్ అధికారులు పట్టించుకోకపోవడం వల్ల, గత నెల చివరలో కురిసిన వర్షాల వల్ల వాగు పొంగి 600 ఎకరాలలో వరి పంట ముంపుకు గురైందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం అన్నదాత సుఖీభవ పథకం కింద ఇస్తానన్న రూ. 20,000 వెంటనే ఇవ్వాలన్నారు. రైతు సేవా కేంద్రాలలో విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో కాకుమాను మండలం రైతు సంఘం నాయకులు నల్లమోతు రాజేంద్ర, కౌలు రైతు సంఘం నాయకులు చుక్కా యానాదులు, రైతులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ చేబ్రోలు శాఖ, లగడపాటి సీతారామయ్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ....

16 మంది ఉపాధ్యాయులకు ఎపిజె అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారాలు

ప్రజాశక్తి చేబ్రోలు

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరముందని, విద్యారంగ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న జీవో 117ను రద్దు చేయాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. చేబ్రోలుమండల యుటిఎఫ్ కార్యాలయం ఉపా ధ్యాయ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 16 మంది ఉపాధ్యాయులకు ఎపిజె అబ్దుల్ కలాం ఉత్తమ ఉపాధ్యాయ ప్రతిభ పురస్కారాలను అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ అవార్డు గ్రహీతలందరినీ ఆయన అభినందించారు. ఉపాధ్యాయు లు విద్యార్థుల మధ్య సంబంధం విద్యార్థుల స్థితిని మారుస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు దిగువ మధ్యతరగతి పేద పిల్లలే అధికమని అన్నారు . ఈ స్థితిని మెరుగుపరచడానికి విద్య దోహదం చేస్తుందని అటువంటి విద్యను అందించే ఉపాధ్యాయులది సమాజంలో ఉన్నత స్థానం అన్నారు. ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు కనీస హక్కులు, సౌకర్యాలు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. దీప్తి పబ్లికేషన్స్ అధినేత ఏ ఆంజనేయులు మాట్లాడుతు విద్యా రంగంలో యు.టీ.ఎఫ్ సేవలు అభినందనీయమని అన్నారు. లగడపాటి సీతారామయ్య ట్రస్ట్ చైర్మన్ వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యారంగంలో ప్రముఖ సేవలు అందించిన వారిని ఈ అవార్డు ద్వారా గౌరవించుకోవడం ఆనందంగా ఉంద న్నారు. ఉపాధ్యాయ వృత్తిపై సీతారామయ్యకు ఆయన కుటుంబానికి ఉన్న గౌరవంతో ట్రస్టు తరపున ఈ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించటం అభినందనీయమని కొనియాడారు.

సభాధ్యక్షులు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై ఐదు దశాబ్దాలుగా యుటిఎఫ్ పోరాటాలుచేస్తుందని, విద్యారంగ అభివృద్ధికి నికరంగా పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో యు.టీ.ఎఫ్ మండల కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వై రమేష్ బాబు, డి నాగేశ్వరరావు, కోశాధికారి కే శ్రీనివాసరావు , అధ్యక్షులు షేక్ పర్వీన్, మండల సహా అధ్యక్షులు ఎం శ్రీనివాసరావు, కార్యదర్శులు ఎన్ విజయలక్ష్మి, విజయరాజు, శ్రీనివాసమూర్తి, కష్ణారెడ్డి జిల్లా కౌన్సిలర్లు ఎల్వి రమణ రావు, షేక్ సైదా మండలంలోని ఉపాధ్యాయులు, అవార్డు గ్రహీతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఇర్ఫాన్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు

నీట్‌లో పాతగోతాల విక్రేత కుమారుని ప్రతిభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నీట్ ఫలితాల్లో నరసరావుపేట పట్టణం వెంగల్‌రెడ్డి కాలనీకి చెందిన షేక్ ఇర్ఫాన్ 608 మార్కులు సాధించి గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించారు. ఇర్ఫాన్ తండ్రి ఖాసిం కరీముల్లా పాత గోతాల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. నీట్ ప్రవేశ పరీక్షలో ప్రతిభ చాటి ఉచిత మెడికల్ సీటు సాధించిన ఇర్ఫాన్‌ను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు బుధవారం అభినందించారు. భవిష్యత్‌లో మంచి డాక్టర్ కావాలని, పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.

విద్యార్థినిని సత్కరిస్తున్న ప్రిన్సిపల్ రవి నాయక్, ఉపాధ్యాయులు

మోడల్ స్కూల్ విద్యార్థినికి ఎంబిబిఎస్ సీటు

వి.రెడ్డిపాలెం పాఠశాలలో ఘన సన్మానం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం కొత్తపల్లిలోని వ్యవసాయ కుటుంబానికి చెందిన పేద విద్యార్థిని రుద్రపాటి చెన్నకేశవులు, నాగవల్లి దంపతుల కుమార్తె శ్రీనిధి, అదే మండలంలోని వి.రెడ్డిపాలెం ఎపి మోడల్ స్కూల్ - కళాశాలలో గత విద్యా సంవత్సరంలో బైపిసి పూర్తి చేసి నీట్‌లో ప్రతిభ చూపి మెడికల్ సీటు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో బుధవారం అభినందన సభలో ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రవినాయక్ మాట్లాడుతూ శ్రీనిధి క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర దీక్షతో చదివి ఎంబిబిఎస్‌లో సీటు సాధించటం సంతోషంగా ఉందన్నారు. మిగతా విద్యార్థులు శ్రీనిధిని ఆదర్శంగా తీసుకుని రాణించాలన్నారు. అనతరం శ్రీనిధిని సత్కరించారు.

బియ్యానికి బదులు బలవంతంగా డబ్బులు

ప్రజాశక్తి - వినుకొండ

కార్డుదారులకు రేషన్ డీలర్లు బియ్యం ఇవ్వకుండా డబ్బులు బలవంతంగా ఇస్తున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తహశీల్దార్‌కు సిపిఐ నాయకులు బుధవారం ఫిర్యాదు చేశారు. బియ్యం బదులు డబ్బులు తీసుకోవాల్సిందేనంటూ కొన్ని నెలలుగా రేషన్ కార్డుదారులను డీలర్లు ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. ఎమ్‌డియు నిర్వాహకుడి వేలిముద్రతో రేషన్ డీలర్లే తమ షాపుల వద్ద కార్డుదారులకు బియ్యానికి బదులు డబ్బులు ఇచ్చి అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. దీనిపై చర్యలు తీసుకోకుంటే సిఎం, డిప్యూటీ సిఎంకు ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, రాము, మల్లికార్జున, దావీదు, వెంకటేశ్వర్లు, సాంబయ్య, మస్తాన్ పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మూఢ నమ్మకాలు.. కొనసాగుతున్న దాడులు..

ప్రజాశక్తి- విజయపురిసౌత్

అత్యంత వెనుకబడిన పల్నాడులోని మాచర్ల ప్రాంతంలో మూఢనమ్మకాలు కొనసాగుతున్నాయి. మాచర్ల మండలం తాళ్లపల్లిలో చేతబడి నెపంతో వృద్ధురాలుపై దాడి చేసిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన 65 ఏళ్ల యంద్ర బుచ్చమ్మ అనే వృద్ధురాలు ఒంటరి మహిళగా జీవిస్తుంది. గ్రామానికి చెందిన కానసాని యల్లయ్య తన కుమారుడుకి చేతబడి చేశావంటూ బచ్చమ్మపై రోకలి బండతో దాడి చేశాడు. స్థానికులు రావటంతో యల్లయ్య అక్కడ నుంచి పారిపోయాడు. గాయాలు పాలైన బుచ్చమ్మను ఆటోలో మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. దాడిచేసిన వ్యక్తి బుచ్చమ్మ చెల్లెలు కుమారుడు. కొంత కాలం క్రితం యల్లయ్య కుమారుడు ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. బుచ్చమ్మ చేతబడి వలే ఇది జరిగిందనే అనుమానంతో ఈ దాడికి పాల్పడ్డాడు. దాడిపై విజయపురిసౌత్ పోలీసులు కేసు నమోదు చేశారు.

గతంలోనూ దాడులు, హత్యలు

చేతబడి, క్షుద్రపూజలు వంటి మూఢనమ్మకాలను ఈ ప్రాంతవారు బలంగా నమ్ముతున్నారు. గతంలో కూడా చేతబడి చేస్తున్నారనే నెపంతో పలువురుపై దాడులు, హత్యలు చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. వెల్దుర్తి, మాచర్ల మండలాల్లో ఇటువంటి దాడులు జరిగాయి. ప్రస్తుతం దాడి జరిగిన తాళ్ళపల్లి గ్రామంలో గతంలో ఒకర్ని కొట్టి చంపారు. కొత్తూరులో దాడులు, ఒక వ్యక్తి హత్య జరిగింది. చెంచుకాలనిలో ఒక వ్యక్తి హత్య జరిగింది.

మూఢనమ్మకాలు ఉన్మాదులను చేస్తాయి : జెవివి

మూఢనమ్మకాలు ప్రజలను ఉన్మాదులుగా తయారుచేస్తాయని జనవిజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు అదినారాయణ అన్నారు. తాళ్ళపల్లిలో దాడిని ఖండిస్తూ ఆయన మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్న దేశంలోనే చేతబడులు లాంటి మూఢవిశ్వాసాలతో పల్నాడు ప్రజలు ఉన్నారన్నారు. సాధారణంగా కొంతమంది మానసిక ఒత్తిడికి లోనై అనేక రకాలు ఇబ్బందులు పడుతుంటారేగాని అది చేతబడి కాదని అన్నారు. బాధితులను డాక్టర్లతో కౌన్సెలింగ్ ఇప్పించి తగిన వైద్యం చేయించి కుటుంబ సభ్యులు సరిగా చూసుకుంటే ఇలాంటి వాటికి తావుండదన్నారు. ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు.

దాడికి గురైన బుచ్చమ్మ

మహిళలను అవమానించడం మాజీ సీఎంకు తగదు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాట్లాడుతున్న దాసరి ఉదయ శ్రీ

భూమిలో, ఆకాశంలో సగంగా భావించే మహిళను అవమానించడం మాజీ ముఖ్యమంత్రి స్థాయికి తగదని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై టిడిపి నరసరావుపేట పార్లమెంటరీ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది దాసరి ఉదయశ్రీ (నామా) అన్నారు. టిడిపి జిల్లా కార్యాలయంలో బుధవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ అమ్మ, అక్కా, చెల్లి, అవ్వా అంటూనే మాజీ ముఖ్యమంత్రి సొంత పత్రికలో మహిళను అవమానించారని మండిపడ్డారు. జత్వానీ కేసుకు సంబంధించి మొత్తం తాడేపల్లి ప్యాలెస్‌లోనే పథకం పన్నిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. జత్వానీ తప్పు చేసినట్టు ఆధారాలు లేకపోయినా పారిశ్రామిక వేత్తను కాపాడేందుకు ఆమెపై కేసు పెట్టించి జగన్మోహన్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని అన్నారు. వైసిపి పాలనలో నిత్యం మహిళలపై దాడులు, అత్యాచారాలు జరిగాయని, అందుకే ఆ పార్టీకి మహిళలు బుద్ధి చెప్పారని అన్నారు.

ఏడాదంతా ఆదాయం వచ్చేలా సాగు పద్ధతులు

ప్రకృతి వ్యవసాయ పంటలను పరిశీలిస్తున్న అమలకుమారి

ప్రజాశక్తి - బెల్లంకొండ

ప్రకృతి వ్యవసాయ విధానంలో ఎటిఎం మోడల్ విధానాన్ని పాటిస్తే రైతులకు నిరంతరం ఆదాయం పొందవచ్చని ప్రకృతి వ్యవసాయం పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమలుకుమారి చెప్పారు. మండలంలోని నాగిరెడ్డిపాలెంలో మహిళా రైతు కె.జ్యోతి ఎటిఎం మోడల్ సూర్య మండలం మోడల్ విధానంలో సాగు చేసిన పైర్లను అమలకుమారి బుధవారం పరిశీలించారు. మొత్తం 27 రకాల పంటలు కూరగాయలు, ఆకుకూరలు, దుంప జాతి, తీగజాతి, నూనె జాతి, పూల రకాల, వివిధ రకాల పంటలను ఒకే పొలంలో వేసి 365 రోజులు కూడా ఆదాయాన్ని అర్జిస్తున్నట్లు చెప్పారు. భూములలో వివిధ రకాల పలు పంటలు వేయటం వలన జీవవైవిధ్యం పెరిగి అధిక దిగుబడి వస్తుందన్నారు. అనంతరం గ్రామంలోని టి.మాధవి వేసినటు ఏ గ్రేడ్ మోడల్ వరి పంటను సందర్శించారు. వరి పంట వేసే ముందు విత్తనాన్ని బీజామృతంతో విత్తన శుద్ధి చేసి 25 రోజుల తర్వాత నారు శుద్ధి కూడా చేస్తే తెగుళ్లను ఆశించవని, అధిక శాతం పిలకలు వస్తాయని చెప్పారు. వరిగట్లను ఐదు అడుగులు పెద్దవిగా చేసి గట్లపై కూరగాయలు, పండ్ల, మొక్కలు వేస్తే అదనపు ఆదాయం వస్తుందన్నారు. కార్యక్రమంలో అనంతలక్ష్మి, అంజలి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైవర్లు, కండక్టర్లకు 2022 నుండి నైట్‌హాల్ట్ అలవెన్స్ పెండింగ్

మాట్లాడుతున్న పి.దామోదరరావు

ప్రజాశక్తి - వినుకొండ

ఆర్టీసీ డ్రైవర్/కండక్టర్లకు, హెడ్ క్వార్టర్స్ విడిచి బయట ప్రదేశాల్లో ఉద్యోగం చేస్తున్న ఉద్యోగులందరికీ 2022 నుండి నైట్ హాల్టు అలవెన్సులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని సత్వరమే చెల్లించాలని ఏపీపీటీడీ (ఆర్టీసి) ఎంప్లాయీస్ యూనియన్ (ఇయు) రాష్ట్ర అధ్యక్షులు పి.దామోదరరావు కోరారు. యూనియన్ వినుకొండ డిపో సమావేశం ఓ ఫంక్షన్ హాలులో బుధవారం నిర్వహించారు. దామోదరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన నాటినుండి ఉద్యోగులకు ప్రమోషన్లు పెండింగులో పడ్డాయని, ఈ సమస్య పరిష్కారమైతే సుమారు 3000 మందికి ప్రమోషన్లు పొందుతారని చెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.శంకరరావు మాట్లాడుతూ ఉద్యోగులకు విలీనం అనంతం ఇస్తున్న ఇ.హెచ్.యస్ ద్వారా సరైన వైద్యసౌకర్యాలు అందడం లేదన్నారు. ఆర్టీసీ విలీనం కాక ముందు ఉన్నవిధంగా రిఫరల్ ఆసుపత్రుల ద్వారా వైద్యసౌకర్యాలు అందించాలని కోరారు. రిటైర్ అవుతున్న వారికి రిటైర్డు ఎంప్లాయీస్ మెడికిల్ స్కీమ్‌ను పునరుద్దరించాలన్నారు. సమావేశంలో డిపో అధ్యక్షులు దాసరి విన్సెంట్ అధ్యక్షతన, కార్యదర్శి పి.సాంబశివరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.కోటేశ్వరరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.కోటేశ్వరరావు, పల్నాడు జిల్లా అధ్యక్షులు యస్.కె.ఖాజా, కార్యదర్శి జి.టి.రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ అసోసియేషన్, ఎన్ఎంయు నుండి 40 మంది ఇయులో చేరారు.

ఘనంగా పౌష్టికాహార మాసోత్సవం

ప్రజాశక్తి - వినుకొండ

పౌష్టికాహార మాసోత్సవాలు అవగాహన సదస్సు స్థానిక జాషువా కళా ప్రాంగణం ఆవరణలో బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎస్‌సిపిఆర్‌సి బత్తుల పద్మావతి, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమారాణి, వినుకొండ ప్రాజెక్ట్ అనురాధ, వినుకొండ మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఒ హాజరై అంగన్వాడిలు ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సభకు వినుకొండ ప్రాజెక్ట్ డైరెక్టర్ అనురాధ అధ్యక్షత వహించారు. బత్తుల పద్మావతి మాట్లాడుతూ చిన్నారులకు నులి పురుగులు నివారణ మాత్రలు వేయాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచాలని చెప్పారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలన్నారు. సిడిపిఒ, మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ బయట తిరిగేటప్పుడు బూట్లు, చెప్పులు ధరించాలని, భోజనం తినే ముందు తిన్న తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవడం మంచిదని చెప్పారు.అనంతరం గర్భిణులకు సీమంతాలు చేశారు.

ప్రజాశక్తి - క్రోసూరు

88 తాళ్లూరు ప్రాజెక్టు పరిధిలోని హస్నాబాద్‌లో బుధవారం పోషకాహార మాసోత్సవాలు నిర్వహించగా అధ్యక్షత వహించిన సూపర్వైజర్ సయ్యద్ మైబున్నీసా మాట్లాడారు. చిన్నపిల్లల ఆరోగ్య పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పుట్టిన పిల్లలలో డబ్బా పాలు కాకుండా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, దానివల్ల వారు అనారోగ్యానికి గురవకుండా ఉంటారని చెప్పారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు పండ్లు తినాలని సూచించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఊరు శుభ్రంతోనే జనం శుభ్రత..

ప్రజాశక్తి - క్రోసూరు

గ్రామం పరిశుభ్రంగా ఉంటే ప్రజలు కూడా బాగుంటారని ఎంపిడిఒ మహేష్‌బాబు, ఉప సర్పంచ్ మస్తాన్ అన్నారు. స్వచ్ఛత హీ సేవలో భాగంగా మండల కేంద్రమైన క్రోసూరులో బుధవారం ర్యాలీ, మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఆరోగ్య ఉపకేంద్రం ప్రాంగణంలో శుభ్రం చేశారు. ఊటుకూరు ఆరోగ్య ఉప కేంద్రం వద్ద స్వచ్ఛత హీ సేవ నిర్వహించగా కార్యదర్శి షేక్ ఖాజావలి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మాబులా, సిబ్బంది పాల్గొన్నారు.

జయభేరి అపార్ట్‌మెంట్ వాసుల నిరసన

వసతులు లేవని కార్లు అడ్డుపెట్టి ఆందోళన

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

లక్షల రూపాయలు వెచ్చించి, సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలని, కొనుగోలు చేసిన అపార్ట్మెంట్ లో సరైన వసతులు లేవని, జయభేరి గేట్లు మూసివేసి, కార్లు అడ్డుపెట్టి, వినూత్నంగా నిరసన వ్యక్తం చేసిన ఘటన ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి జాతీయ రహదారి వద్ద నిర్మాణమైన జయభేరి అపార్ట్మెంట్స్ లో చోటుచేసుకుంది. బుధవారం కుంచనపల్లి పరిధిలోని జయభేరి బహుళ అంతస్తుల నివాస వాసులు తమ గోడును నిరసన రూపంలో కార్లు అడ్డుపెట్టి మరి తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు ఫ్లాట్స్ కొనుగోలు చేసిన బాధితులు మాట్లాడుతూ జయభేరి సంస్థ అంటే ఒక నమ్మకం ఉండేదని అన్నారు. తాము ఫ్లాట్స్ కొనుగోలు చేసే సమయంలో అన్ని మౌలిక వసతులు ఉన్నాయని చెప్పి, తీరా కొనుగోలు చేశాక ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయలేదని, జయభేరి నిర్మాణ సంస్థ తమని మోసం చేసిందని వాపోతున్నారు. ఆరు నెలల నుండి మెయిల్ తో పాటు, వివిధ రూపాలలో జయభేరి నిర్మాణ సంస్థకు ఫిర్యాదు చేస్తున్న పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు. అదేవిధంగా పార్కింగ్లో లైట్లు వెలగకపోవడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం, కనీసం అగ్ని ప్రమాదం సంభవిస్తే సురక్షితంగా బయటపడడానికి ఫైర్ సేఫ్టీ కూడా అమర్చలేదని, ఏదైనా అనుకోకుండా జరగరానిది జరిగితే మమ్మల్ని రక్షించే దిక్కు కూడా లేదని ఆవేదన చెందారు. తక్షణమే జయభేరి నిర్మాణ సంస్థ అపార్ట్మెంట్స్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని యాజమాన్యానికి తెలియచెప్పేందుకు , తమ ఆవేదనను నిరసన రూపంలో తెలియజేసేందుకే చేస్తున్నామని తెలిపారు.

కార్లు అడ్డుపెట్టిన అపార్ట్మెంట్ వాసులు

కూటమి ప్రభుత్వం ఏర్పడి వందరోజులు

ప్రజాశక్తి - మంగళగిరి :కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం శ్రీలక్ష్మినరసింహాస్వామి ఆలయంలో టీడీపీ నాయకులు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కుటుంబం సంతోషా లతో జీవిం చాలని, చంద్రన్న పాలనలో అందరూ సుభిక్షంగా ఉండాలని కోరుతూ నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు మాజేటి సూర్యవేణు గోపాల కష్ణశ్రేష్ఠి వారి కుటుంబ సభ్యులతో కలిసి కళ్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వాకా మంగరావు, తమ్మిశెట్టి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దేశ సమగ్రతకు ప్రతీక ఎన్‌సిసి

ప్రజాశక్తి-గుంటూరు

దేశ సమగ్రతకు ప్రతీక ఎన్‌సిసి అని టిజెపిఎస్ కాలేజి సెక్రెటరీ, కరస్పాండెంట్ కె.వి బ్రహ్మం అన్నారు. న్యూఢిల్లీలో సెప్టెంబర్ 2 నుండి 13 వరకూ నిర్వహించిన తలసైనిక్ క్యాంప్ అఖిలభారత పోటీలలో టిజెపిఎస్ విద్యార్థి గుంటుపల్లి వెంకట దినేష్ ఫైరింగ్‌లో ఐదో స్థానంలో నిలిచాడని తెలిపారు. ఈ సందర్భంగా వెంటక దినేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ మేజర్ ఏబిపి మనోహర్ మాట్లాడుతూ ఎన్‌సిసి అంటేనే క్రమశిక్షణ సామాజిక దక్పథం, సమైక్యత భావన అని తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారి మేజర్ పి.కుమార్‌రాజా, అధ్యక్షులు పోలిశెట్టి శ్యాంసుందర్, కమిటీ సభ్యులు పోలిశెట్టి నాగసుందరం అభినందించారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు అభినందన...

స్టూడెంట్స్, టీచర్స్, ఎడ్యుకేటర్స్, పేరెంట్స్ సంస్థ వారు గుంటూరు జిల్లా నెక్కల్లు గ్రామంలో నిర్వహించిన శిక్షణలో పాల్గొన్న కళాశాల విద్యార్థులను బుధవారం కాలేజి సెక్రెటరీ కెవి.బ్రహ్మం అభినందించారు. శిక్షణలో యన్.నరేష్, వై వంశీ, కె.విన్సీ, సుబ్బాయమ్మ, ఆర్.అశ్విత, టి.మరనాత, ఈశ్వర్ లాల్ నాయక్, యలమంద తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల అధ్యక్షులు పి.శ్యాంసుందర్, పి.నాగసుందరం, ప్రిన్సిపాల్ మేజర్ ఏ.బి.పి. మనోహర్, ఎన్ఎస్ ఎస్ అధికారి, డాక్టర్ జె. వి. సుధీర్ కుమార్, ఆర్.జయ శైలజ ఉన్నారు.

ఎన్‌సిసి విద్యార్థి వెంటదినేష్‌ను అభినందిస్తున్న కళాశాల సెక్రెటరీ, ప్రిన్సిపాల్ తదితరులు

వేధింపులను నివారించాలి : సిడిపిఒ

ప్రజాశక్తి-తాడికొండ : చిన్నారులపై జరుగుతున్న శారీరక, మానసిక, లైంగిక హింస, వేధింపులు, వివక్ష అరికట్టాలని ఫిరంగిపురం సిడిపిఒ ప్రసూన పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని దామరపల్లిలో చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలలపై వేధింపులు నివారించాలి -వారిని స్వేచ్ఛగా చదువుకోనివ్వాలి అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతు బాలలను లైంగిక వాంఛతో హింసించినా, లైంగిక నేరాలు నుండి బాలల రక్షణ చట్టం 2012 ప్రకారం కఠిన కారాగార శిక్ష పడే అవకాశం ఉంటుందని తెలియపరిచారు. బాలల పట్ల ఎవరైనా హేళన చేయటం, ఒత్తిడి చేయటం, అయోమయానికి గురి చేయడం వంటివి పాల్పడితే ధైర్యంగా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, బాగా నమ్మకమైన వ్యక్తికి తెలియ జేయాలని, తోటి బాలలు వేధింపులకు గురికాబడినప్పుడు వారికి అండగా నిలవాలని అన్నారు. ఈ సందర్భంగా గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ గురించి బాలలకు వివరించారు. కార్యక్రమలో క్రాప కోఆర్డినేటర్, సమీర్, వెంకట్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ నాగమల్లే శ్వరరావు, సర్పంచ్ సరస్వతి, పి. ప్రియాంక, నాగమల్లేశ్వరి, కౌసల్యా దేవి, ఆశ వర్కర్లు, క్రాఫ్ సిబ్బంది జయరాజు, సౌభాగ్యం పాల్గొన్నారు.

వరద బాధితులకు సాయం

ప్రజాశక్తి-తాడేపల్లి

ఇటీవల వరదల్లో సర్వం కోల్పోయిన వారికి సూర్యావతి స్లం సమైఖ్య గ్రూపుల మహిళలు సామాజిక బాధ్యతగా పలువురు దాతల నుండి వస్త్రాలు, పాత్రలు తదితరాలను సేకరించారు. సుందరయ్య నగర్‌లోని లీలా సుందరయ్య కళా వేదిక వద్ద ప్రతినెలా జరిగే సమావేశంలో భాగంగా బుధవారం దుస్తులను గ్రేడింగ్ చేసి ప్యాకింగ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం ఆర్థిక వ్యవహారాలకే డ్వాక్రా మహిళలు పరిమితం కాకుండా సామాజిక స్పృహను కలిగి ఉండాలన్నారు. అనంతరం బాధితులకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి.గిరిజ, పలువురు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్మెంట్ యాప్ సర్వే శిక్షణ

ప్రజాశక్తి దుగ్గిరాల

మండలంలోని ప్రతి గ్రామంలో డోర్ టు డోర్ సర్వే నిర్వహించి స్కిల్ డెవలప్మెంట్ యాప్‌లో అప్లోడ్ చేసేందుకు గ్రామ సచివాలయ సిబ్బందికి చెందిన అన్ని శాఖల వారికి మరియు పంచాయతీ కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఇంచార్జ్ ఎంపీపీ షేక్ షబానా ప్రారంభించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో

ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ప్రతిరోజు రెండు బ్యాచిలకు శిక్షణ ఇస్తారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ వనరుల శాఖ మరియు ఐటీ మంత్రి నారా లోకేష్ ఆదేశానుసారం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద దుగ్గిరాల మండలం నుండి ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఈఓపిఆర్డి పి శ్రీనివాసరావు తెలిపారు. ఈ యాప్ లో సాంకేతిక విద్య అర్హత కలిగిన వారందరినీ గుర్తించి అప్లోడ్ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ డి సి ఓ వి సుజాత సీనియర్ మేనేజర్ ఏపీ ఎస్ ఎస్ డిసి గోపికృష్ణ అసోసియేటెడ్ మేనేజర్ కె శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు వెయ్యి రోజుల సంరక్షణ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

గర్భిణులకు వెయ్యి రోజుల సంరక్షణ అవసరం అని ప్రత్తిపాడు సెక్టార్ సూపర్ వైజర్ భారతి అన్నారు. బుధవారం ప్రత్తిపాడు సెక్టార్ పరిధిలోని యాదవ బజార్ లో ఉన్న అంగన్వాడీ కేంద్రం పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ భారతి మాట్లాడుతూ గర్భిణి నాలుగు సార్లు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీకార్యకర్త నసరమ్మ, గర్భిణులు బాలింతలుపాల్గొన్నారు.

నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో కెఎల్‌యు ఎంఒయు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

సాంకేతిక విద్యలో గణనీయమైన పురోగతిని సాధించిన కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో ప్రముఖ గ్లోబల్ పారిశ్రామి కవేత్తల సహకారంతో భవిష్యత్తులో గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్ ఫ్యూచర్ స్కిల్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ని ప్రారంభిస్తామని వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారథివర్మ బుదవారం తెలిపారు. ఈ మేరకు ఢిల్లీలో ఒక సదస్సులో నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్‌డిసి)తో అవ గాహన ఒప్పందం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, కామర్స్, సైన్సెస్ వంటి విభిన్న రంగాలలో యుజి, పిజి కోర్సులతో పాటు డాక్టోరల్ స్థాయిలలో విస్తృతమైన కోర్సులను అందిస్తున్న తమ వర్శిటీ ఈ సహకారం వలన సాంప్రదాయ మౌలిక సదుపాయాలను అధిగమించింది ఇది డిజిటల్ యుగానికి అనుగుణంగా విద్యార్ధులలో నూతన ఆవిష్కరణలను, నైపుణ్యాలను ప్రోత్సహించే పర్యావరణ వ్యవస్థలను పెంపొందించి, గ్లోబల్ టెక్నాలజీ ల్యాండ్‌స్కేప్‌లో పాల్గొనేవారిగా చేయడంతో పాటు నాయకులుగా ఎదగడానికి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కేంద్రాలు ప్రతి సెమిస్టర్‌కు 6000 మంది విద్యార్థులకు, భవిష్యత్తు నైపుణ్యాలపైన, ప్రత్యక్షంగా ప్రాజెక్ట్ లతో పాటు గ్లోబల్ సర్టిఫికేషన్‌లు, ఇంటర్న్‌షిప్‌లతో శిక్షణ ఇస్తా యన్నారు. అవగాహన ఒప్పందాల పైన సంతకాల కార్యక్రమంలో ఏఐసీటీఈ చైర్మన్ ప్రొఫెసర్ టి.జి. సీతారాం, నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఉపాధ్యక్షులు నితిన్ కపూర్, కేంబ్రిడ్జ్ యూనివర్శిటీ సిఇఒ పీటర్ ఫిలిప్స్, అథ్నోటెక్ సిఇఒ కిరణ్ రాజన్న, కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ విసి డాక్టర్ జి.పార్థసారదివర్మ, స్కిల్ డెవలప్ మెంట్, డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

హారికను అభినందిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

జాతీయ స్థాయి ట్రెక్కింగ్‌లో తెనాలి విద్యార్థిని హారిక

ప్రజాశక్తి-తెనాలిరూరల్

సెప్టెంబర్ 10 నుంచి 17 వరకూ ఆల్ ఇండియా ట్రెక్కింగ్ కేరళ ఇడుక్కి జిల్లా కులమావులో జరిగిన కేరళ ట్రెక్-1 జాతీయ స్థాయి క్యాంపులో కొత్తపేట శ్రీ రావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని బత్తిన నాగ హారిక పాల్గొందని, క్యాంప్ ను విజయవంతంగా పూర్తి చేసినట్లు పాఠశాల ప్రధాన ఉధ్యాయుని షేక్ మౌలాబి తెలిపారు. బుధవారం బాలుర పాఠశాలలో హరికను అభినందించారు. జాతీయస్థాయిలో జరిగిన ట్రెక్కింగ్ క్యాంపులో తమ పాఠశాల విద్యార్థిని పాల్గొనడం ఆనందంగా ఉందని ఉపాధ్యాయులు సిహెచ్ సుందరరావు, వి నాగేశ్వరరావు, చక్రవర్తి, సలీం బాజీ, బాబు, శ్యామ్ ప్రసాద్ తదితరులు అభినందించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, కర్ణాటక, అండమాన్ నికోబార్, గోవా, లక్షద్వీప్ నుంచి ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారని ఎన్‌సిసి అధికారి పరిశా సర్దార్ తెలిపారు. ఈ క్యాంప్‌లతో ఎన్‌సిసి విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం, జాతీయ భావం, క్రమశిక్షణ, సోదరభావం పెంపొందుతాయని తెలిపారు. హారికకు జాతీయ స్థాయి ధ్రువ పత్రంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు ప్రశంసాపత్రాన్ని అందజేసినట్లు వివరాలను సర్దార్ తెలిపారు.

నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న ప్రభుత్వాలు

ప్రజాశక్తి - మంగళగిరి

ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రెండు లక్షల 35 వేల ఉద్యోగాల భర్తీ చేస్తానని చెప్పి నిరుద్యోగ యువతను మోసం చేసిందని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ వలి ఎన్డీఏ ప్రభుత్వం పై మండిపడ్డారు. బుధవారం మంగళగిరి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో మీడియాతో వలి మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తానని, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు. 100 రోజులు సంబరాలు చేసుకుంటున్నారని హామీలు అమలు చేయాలని, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి విశాఖ ఉక్కు ప్రైవేటు కరణను ఆపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వలి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు జాలాది నవీన్, జానీ మహమ్మద్, పధ్వీరాజ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఇఒ మేకల లక్ష్మీనారాయణ

ముగిసిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మండల వ్యాప్తంగా ఉపాధ్యాయులకు నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు బుధవారంతో ముగిసినట్లు ఎన్విఆర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయని పివి సుధారాణి తెలియజేశారు. మంగళ, బుధవారాల్లో నిర్వహించిన సబ్జెక్ట్ కాంప్లెక్స్, ప్రైమరీ కాంప్లెక్స్ సమావేశాలకు 100 శాతం ఉపాధ్యాయులు హాజరయ్యారన్నారు. సమావేశాలకు రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించిన ఉపాధ్యాయిని పి అరుణ తొలుత అజెండాలోని అంశాలను సెషన్స్ వైజ్ కాంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాలలకు విభజించి సమావేశాలు విజయవంతంగా నిర్వహించేలా కృషి చేశారని ఆమె తెలిపారు. బేస్ లైన్ టెస్ట్, గ్రేడ్స్ అకడమిక్ మానిటరింగ్ యాప్‌లో అప్లోడ్ చేయడం, టీచర్స్ రిసోర్స్ బుక్, లెసన్ ప్లాన్ తయారీ, స్విఫ్ట్ చాట్ యాప్ తదితర అంశాలపై మండల విద్యాశాఖ అధికారులు మేకల లక్ష్మీ నారాయణ, వి జయంతిబాబు ఉపాధ్యాయులతో చర్చించారు. కార్యక్రమంలో మండల పరిధిలో ప్రైమరీ పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్‌ఎం టి శ్రీదేవి పాల్గొన్నారు.

సైబర్ క్రై పట్ల అప్రమత్తంగా ఉండండి : ఎస్‌పి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎటిఎం కేంద్రాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్‌పి సతీష్ కుమార్ కోరారు. డెబిట్, క్రెడిట్ కార్డు కొత్త వారికి ఇవ్వరాదని, పిన్ నెంబరు ఎవ్వరికి చెప్పరాదన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సైబర్ నేరాల బారిన పడిన వారు వెంటనే 1930కి ఫోన్ చేయాలన్నారు. ఈ కార్డులు వినియోగించే ముందు కొత్త వారిని దరిచేరనీయవద్దని కోరారు. గుర్తు తెలియని వ్యక్తులతో ఆర్థిక లావాదేవీల గురించి మాట్లాడవద్దని కోరారు. ఎటిఎం కేంద్రాల వద్ద గుర్తు తెలియని వ్యక్తులు సమక్షంలో కార్డులను వినియోగించవద్దని కోరారు.

స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పిగా సీతారామయ్య

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లా స్పెషల్ బ్రాంచి డిఎస్‌పిగా బి.సీతారామయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు డిఎస్‌పిగా ఉన్న ఆయన బదిలీపై గుంటూరు ఎస్‌బి డిఎస్‌పిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన్ను పలువురు అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.

ట్రాఫిక్ డిఎస్‌పిగా రమేష్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ట్రాఫిక్ డిఎస్‌పిగా ఎన్.రమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో ఆయన ట్రాఫిక్ విభాగానికి బదిలీ అయ్యారు. నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తానని తెలిపారు.

ఆర్‌విఆర్ అధ్యాపకురాలికి డాక్టరేట్

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ సరయు ఉన్నంకు అన్నామలై యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. సరయు 'ఇన్వెస్టిగేషన్ ఆన్ ఫోటో వోల్టాయిక్ మెటీరియల్స్ ఫర్ మేగ్జిమమ్ పవర్ ఎన్హాన్స్‌మెంట్ ఫ్రం ఫోటో వోల్టాయిక్ అరె అండర్ పార్షియల్ షేడింగ్ సిచ్యూయేషన్స్' అనే అంశంపై అన్నామలై యూనివర్సిటీ అధ్యాపకులు డాక్టర్ ఎం.వనితశ్రీ, ఆర్‌విఆర్ అధ్యాపకులు డాక్టర్ రామకోటేశ్వరరావు సంయుక్త పర్యవేక్షణలో పరిశోధన చేశారు. ఈ సందర్భంగా సరయును కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ తదితరులు అభినందనలు తెలిపారు.

రెడ్డిపాలెం రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

అధికారులు, సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్

రెడ్డిపాలెం రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని, 3 రోజుల్లో విస్తరణపై నివేదిక ఇవ్వాలని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అధికారుల్ని ఆదేశించారు. బుధవారం కమిషనర్ రెడ్డిపాలెం రోడ్డు విస్తరణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ రోడ్ల విస్తరణ పనులు వేగంగా జరగాలని, లేకుంటే ప్రజలు ఇబ్బందులు పడతారన్నారు. నూతనంగా నిర్మాణం చేసే రోడ్లను ఎండ్ టు ఎండ్ చేపట్టేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. విస్తరణ పనులు వేగంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రెడ్డిపాలెం ప్రాంతంలో మెయిన్ రోడ్డులో చెత్త కుప్పలు ఎక్కువగా ఉన్నాయని, అదనపు ట్రాక్టర్లు ఏర్పాటు చేసి, వాటిని తొలగించాలన్నారు. అనంతరం జిఎంసి వెహికిల్ షెడ్‌ను తనిఖీ చేశారు. వాహనాల రిపేర్లకు సంబంధించి తగు సూచనలు చేశారు. పర్యటనలో ఎస్.ఈ. శ్యాంసుందర్, ఈఈ కొండారెడ్డి, డిఈఈ సతీష్, టిపిఎస్ సువర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

పెన్షనర్స్‌ను ఉద్దేశించి మాట్లాడుతున్న అసోసియేషన్ నాయకులు

కలెక్టరేట్‌లోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో బుధవారం పెన్షనర్లు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో రిటైర్డ్ ఉద్యోగులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఎపి ఎన్‌జిఒ మాజీ రాష్ట్ర అధ్యక్షులు జి.పూర్ణచంద్రరావు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్యశిబిరంలో ఎయిమ్స్ వైద్యులు డాక్టర్ ఎవి.రామలింగారెడ్డి, ప్రత్యూష డెంటల్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ప్రత్యూష కొండా, డాక్టర్ మోహన్స్ డయాబెటీస్ సెంటర్ వైద్యులు పాల్గొని వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమాన్ని అసోసియేషన్ ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటేశ్వర్లు, స్టేట్ ట్రెజరర్ పి.నాగరాజు, సెక్రెటరీ కె.లూర్దురెడ్డి, పల్నాడు జిల్లా అధ్యక్షులు సిహెచ్.ఎ.సుధాకర్ తదితరులు పర్యవేక్షించారు. కార్యక్రమంలో తొలుత ఇటీవల మరణించిన అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఎన్.వి.నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

మధ్యాహ్న భోజనం మెనూపై సూచనలివ్వండి : జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, వేదికపైన ఇతర అధికారులు

పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థుల సంఖ్య పెంచటానికి మెనూలో అవరమైన మార్పులకు అభిప్రాయాల స్వీకరణకు అధికారులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలతో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి బుధవారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాంశాలకు హాజరైన విద్యార్థుల కంటే మధ్యాహ్న భోజనం చేసే వారి సంఖ్య తక్కువగా ఉంటు ందని, దీనిపై ప్రభుత్వం మెనూలో మార్పు చేసే క్రమంలో జిల్లా స్థాయిలో, గ్రౌండ్ లెవెల్‌లో ప్రజాభిప్రాయం తీసుకొని, అన్ని జిల్లాల నుండి వచ్చిన ప్రజాభిప్రాయం మేరకు మెనూలో మార్పులు చేసే అవకాశం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన పథకానికి ఇచ్చే బడ్జెట్‌ను పెంచట్లేదని, ఉన్న బడ్జెట్‌లోనే మెరుగైన మెనూను అమలు చేయటానికి సలహాలు, సూచనలు, అభిప్రాయాలును తెలుసుకొని ప్రభుత్వానికి నివేదించటానికి ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మధ్యాహ్న భోజనంకు ఇచ్చే బియ్యం లావుగా వుంటున్నాయని, సన్న బియ్యం ఇవ్వాలని కోరారు. చింతపండు పులిహోర బదులు లెమన్‌రైస్ అడుగుతున్నారని, రాగిజావ తాగట్లేదని, దానికి ప్రత్యామ్నాయంగా రాగితో చేసిన చిక్కిలు, లడ్డూలు ఇస్తే బాగుటుందన్నారు. పొంగలి కూడా తినట్లేదని, రోజు మార్చి రోజు ఇచ్చే రాగి జావకి బదులు ఒకరోజు పాలు ఇవ్వాలని, అక్షయ పాత్ర ఫౌండేషన్ వారు అందించే సాంబారు అన్నం కలిపి ఇస్తున్నారని, అలా కాకుండా వైట్‌రైస్, సాంబారు విడి విడిగా ఇవ్వాలని సూచించారు. అలాగే కోడిగుడ్లు అక్షయ పాత్ర ఫౌండేషన్ వారు సరఫరా చేయరని, ఏజెన్సీ వాళ్ళు గుడ్డు ఉడకపెట్టి, పెంకు తీసి ఇస్తున్నారని, దాన్ని పిల్లలు ఇష్టపడటం లేదని, వాళ్ళే పెంకు తీసుకొని తినడానికి ఇష్టపడుతున్నారన్నారు. శనివారం అక్షయపాత్ర ఫౌండేషన్ వారు ఇచ్చే స్వీట్‌ను ప్రసాదంగా భావించి పిల్లలు తినట్లేదన్నారు. అలాగే కుక్కింగ్ ఏజెన్సీ వారు కుక్కింగ్ ఛార్జీలు రావటం లేదని, అప్పులు చేయాల్సి వస్తుందని, ఏ నెలకు, ఆనెల సకాలంలో బిల్లులు ఇస్తే అప్పులు బాధ తప్పుతుందని, అలాగే కుక్కింగ్ ఛార్జీలు పెంచేలా ప్రభుత్వానికి నివేదించాలని కలెక్టర్‌ను కోరారు. అందరు అభిప్రాయాలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్ వాటిని ప్రభుత్వానికి నివేదించటం జరుగుతుందన్నారు. ఇంకా పాఠశాల విద్యార్థులు ఎవరైనా మెరుగైన సూచనలు ఇవ్వాలి అనుకుంటే డిఈఓ వారికి తెలియజేయాలని కోరారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ, వివిధ జెడ్పీ హైస్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, పేరెంట్ కమిటీ సభ్యులు, వంట ఏజెన్సీలు, అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

స్వచ్ఛత ఒక అలవాటుగా మారాలి

సెల్ఫీపాయింట్‌ను ప్రారంభిస్తున్న కమిషనర్

ప్రజాశక్తి- గుంటూరు :గుంటూరు నగర ప్రజలు ప్రతి ఒక్కరూ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొనాలని, నగరంలో స్వచ్ఛత పాటించడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. బుధవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఐటిసి ఎంఎస్‌కె ఫినిష్ సొసైటీ ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్‌ను, సిగ్నేచర్ క్యాంపెయిన్‌ను కమిషనర్ ప్రారభించారు.అలాగే స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలలో భాగంగా రెండోరోజైన బుధవారం దేవాలయాలు, పార్కుల పరిసరాల పరిశుభ్రం, ప్రజారోగ్య కార్మికులకు ప్రధమ చికిత్సపై అవగాహన శిబిరాలు నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మీ, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కష్ణయ్య, ఎంహెచ్‌ఓలు మధుసూదన్, రామారావు, మేనేజర్ ప్రసాద్, ఐటిసి ఎంఎస్కె అండ్ ఫినిష్ సొసైటీ నుండి నిరంజన్, నారాయణ, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆట వస్తువులు అందజేస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు

మున్సిపల్ హైస్కూల్‌కు ఆట వస్తువుల బహూకరణ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక వెంగళరావునగర్ మున్సిపల్ కార్పొరేషన్ బాలికోన్నత పాఠశాలలో మానవతా ట్రస్ట్ తరపున బుధవారం విద్యార్థులకు విలువైన ఆట వస్తువులను బహుకరించారు. ఈ సందర్భంగా సంస్థ ట్రస్ట్ ప్రెసిడెంట్ కొమ్మాలపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ మా సంస్థ ఎల్లప్పుడూ ఇటువంటి సహకారం అందించటానికి ముందు ఉంటుందని చెప్పారు. పాఠశాలలో పిల్లల మనోవికాసానికి తోడ్పడే ఆటలు ఆడుకోవడానికి తగిన పరికరాలను మా సంస్థ ప్రతినిధి ఆర్.భాస్కర్ తల్లిదండ్రులు రెడ్డిచర్ల నాగభూషణం, నందిపాటి జయమ్మ జ్ఞాపకార్థం బహుకరించినట్లు చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్‌పర్సన్ వీర్ల త్రివేణి, వైస్ చైర్మన్ జంగం యెహూషువ, మరియు మానవత సెక్రటరీ కే.సతీష్, వైస్ ప్రెసిడెంట్ సుబ్రమణ్యం, గురువారెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హెచ్ఎం టి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ వసూళ్లపై సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో రెవెన్యూ వసూళ్లు వేగవంతం చేయాలని, డ్రైవ్ మోడ్‌లో అన్ అసెస్మెంట్లు, అండర్ అసెస్మెంట్లకు పన్ను విధింపు జరగాలని నగర కమిషనర్ పులి శ్రీని వాసులు ఆదేశించారు. బుధవారం కమిషనర్ చాంబర్‌లో అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మీ,తో కలిసి డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్లతో రెవెన్యూ విభాగం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ల వారీగా వసూళ్ళ పై సమీక్షించి, పన్ను వసూళ్లలో పురోగతి ఉండాలని, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు పన్ను వసూళ్లపై ప్రత్యేక దష్టి సారించాలని ఆదేశించారు. తదుపరి సమావేశానికి పురోగతి ఉండాలన్నారు. ప్రైవేట్, ప్రభుత్వ ఖాళీ స్థలాల పన్నులు, నీటిచార్జీలు, నగరపాలక సంస్థ షాప్‌ల అద్దెలు వసూళ్లు, రెన్యువల్స్ అంశాల వారీగా నివేదికలు అందించాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు టి.వెంకటకష్ణయ్య, సిహెచ్.శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు బాలాజీబాష, రెహమాన్, సూపరిండెంట్ వెంకట రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐటిఐ కాలేజీలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులోని ప్రభుత్వ డిఎల్‌టిసి ఐటిఐలో నాల్గవ విడత ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా స్థాయి శిక్షణా కేంద్రం, పారిశ్రామిక శిక్షణా సంస్థ సహాయ సంచాలకులు సాయివరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు iti.ap.gov.in వెబ్‌సైట్‌లో ఈనెల 26వ తేదీ ఉదయం 11.59 గంటలలోగా దరఖాస్తు చేసుకో వాలన్నారు. నెట్‌సెంటర్‌లోగానీ, దగ్గరలోని ప్రభుత్వ ఐటిఐ కాలేజిల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, సెప్టెంబర్ 27వ తేదీ, కౌన్సెలింగ్ 28వ తేదీ ఉంటుందన్నారు. ఇతర వివరాలకు 7386885639 నంబర్‌లో సంప్రదించాలన్నారు.



సిఎం సహాయ నిధికి రూ.35 లక్షలు అందచేత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఇటీవల సంభవించిన వరదల వద్ద నష్టపోయిన ప్రజలను ఆదుకోవడానికి సిఎం సహాయనిధికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఆధ్వర్యంలో రూ.35,08, 800ల చెక్కును సిఎం చంద్రబాబు నాయుడుకి టిడిపి నాయకులు బుధవారం వెలగపూడి సచివాలయంలో అందించారు. మాజీ మంత్రి మాకినేని పెద్దరత్తయ్య నేతృత్వంలో ప్రజల నుంచి నిధులు వసూలు చేసి టిడిపి నాయకులు భీమనేని వందనాదేవి, గింజపల్లి శివరాం ప్రసాద్ ,పూర్ణచంద్రరావు ,ఇమ్మడి లీలామల్లేశ్వరరావు, గువ్వల సునీల్ చౌదరి, గింజపల్లి వెంకటేశ్వరరావు, నూకవరపు బాలాజీ, జంపని హనుమంతరావు, కల్లూరు శ్రీనివాసరావు, పంగులూరి రామకృష్ణ, రామినేని శ్రీనివాసరావు తదితరులు సిఎంను కలిసి చెక్కు అందచేసిన వారిలో ఉన్నారు.